



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 329 | ది. 15-3-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 329 | Date : 15-3-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


# చరిత్ర సృష్టించిన తెలంగాణ విద్యుత్ శాఖ

- విద్యుత్ వునియోగంలో ఆల్ టైమ్ రికార్డ్
- ఈ నెల 13న ఒక్క రోజే 341 మిలియన్ యూనిట్ల సరఫరా
- భవిష్యత్ అవసరాలకు సిద్దంగా ఉన్నాం
- విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మార్చి 14 (వార్తాప్రభ) :** తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13, 2026 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13, 2026న తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున రాష్ట్రం 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు అయిన 335.192 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ (20.03.2025) కంటే ఎక్కువ. ఉష్ణోగ్రతలు పెరగడం మరియు వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం మరియు గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి.

**భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ..** రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం మరియు సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ మరియు సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది. ఈ అధిక డిమాండ్ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాను కొనసాగించినందుకు రాష్ట్రంలోని అన్ని విద్యుత్ సంస్థల సిబ్బందిని ఉప ముఖ్యమంత్రి అభినందించారు.

# ప్రకృతి ఒడిలో అభివృద్ధి జాడలు.. గిరిజనం మధ్యప్రగతి ప్రణాళికలు

- వినూత్నంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- గిరిపుత్రుల మధ్య పార్టీ జెండా ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్
- అడవి బిడ్డలతో మమేకమైన ఉప ముఖ్యమంత్రివర్యులు
- కాలినడకన అడవితల్లి బాట రోడ్ల నాణ్యత పరిశీలన
- జల్ జీవన్ మిషన్ పథకం పనుల పరిశీలన
- తాగునీటి సౌకర్యానికి నిధులిచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు



**పాడేరు,మార్చి 14 (వార్తాప్రభ) :** భారీ వేదికలు లేవు. హోర్డింగులు, డీజే శబ్దాల హోరు లేదు. పచ్చటి ప్రకృతి ఒడిలో, ప్రతి అడుగులోనూ ప్రగతి ప్రణాళికలు రూపొందిస్తూ, ఇప్పటి వరకు ప్రజలకి ఏం చేశాం ఇంకా ఏం చేయొచ్చు అని ఆలోచనలు చేస్తూ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మన్యం గ్రామాల్లో గిరి పుత్రుల మధ్య వినూత్నంగా నిర్వహించారు జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలు, కొత్తగా నిర్మించిన రోడ్లు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేదికలయ్యాయి. అడవితల్లి బాట కార్యక్రమం ద్వారా నిర్మించిన రోడ్లు, జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలు, గిరిజన గూడాల్లో ఉన్న స్కూళ్లను పరిశీలిస్తూ ముందుకు సాగిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు గిరిపుత్రుల చెంతకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన గ్రామాల్లో సౌకర్యాల కల్పన, ఉపాధి కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. మాటా మంతి కార్యక్రమం ద్వారా ఏజెన్సీ ప్రజలతో మమేకం అయ్యారు. పాడేరు నియోజకవర్గం పరిధిలోని ఓనూరు, నందిగరువు తదితర గ్రామాలు ఈ వేడుకలకు వేదికగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు.

**ఓనూరు కూడలి వద్ద జెండా ఆవిష్కరణ..** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈసారి గ్రామ స్థాయిలో నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు, తానూ ఓ మారుమూల గిరిజన గ్రామంలో అడవిబిడ్డల మధ్య జరుపుకొన్నారు. ఓనూరు కూడలి వద్ద నిర్మించిన నూతన జెండా స్థూపాన్ని ఆవిష్కరించి పార్టీ శ్రేణులకి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**పీఎం జన్ మన్ (అడవితల్లి బాట) ద్వారా నిర్మించిన రోడ్లు పరిశీలన..** అనంతరం పీఎం జన్ మన్ పథకం ద్వారా ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు 2.4 కిలోమీటర్ల పొడుగున నిర్మించిన నూతన రహదారిని కాలినడకన పరిశీలించారు. రూ. 1.70 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ శైలి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆకట్టుకుంది. కొండలను తొలచి, మార్గమధ్యంలో ఉన్న బండలను తొలగించి, ఎంతో కష్టపడి నాణ్యత వ్యవహారంలో రాజీపడకుండా నిబద్ధతతో రోడ్డును పూర్తి చేసిన అధికారులను అభినందించారు. 2.4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం మధ్యలో 8 కల్వర్టులు నిర్మించాల్సి వచ్చిందని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. కాలినడకన వెళ్తూ.. కల్వర్టులు, రోడ్లకు ఇరువైపులా గిరిజనుల సాగులో ఉన్న పొలాలను పరిశీలించారు. చిన్నారులతో కలసి థ్యాంక్యూ మోదీజీ అంటూ రోడ్డు నిర్మాణానికి పీఎం జన్ మన్ నిధులు కేటాయించినందుకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పోడు వ్యవసాయ కమతాల్లో చేపట్టిన భూ అభివృద్ధి పనుల వివరాలు అధికారులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. కొండవాలు పోడు భూముల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన రాళ్ల గోడలను పరికించారు.

# బీసీలకు 'రక్షణ'తో భరోసా

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి...
- వెనుకబడిన వర్గాల ధన, మాన, ప్రాణ రక్షణకు ప్రాధాన్యం
- బీసీల గౌరవప్రద జీవనం కూటమి సంకల్పం : మంత్రి సవితబీసీల రక్షణమే కూటమి లక్ష్యం : మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర
- విజయవాడలో బీసీ రక్షణంపై బీసీల మంత్రుల భేటీ
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్




**విజయవాడ,మార్చి 14 (వార్తాప్రభ) :** 138 వెనుబడిన తరగతుల కులాల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించేలా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నామని, త్వరలోనే ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. బీసీలను కులం పేరుతో గాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక బహిష్కరణలకు పాల్పడినా గాని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత నేతృత్వంలో శనివారం నిర్వహించిన బీసీ రక్షణ చట్టం భేటీలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు. మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను నెరవేరు-స్తున్నామని, ఈ నేపథ్యంలో త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని తెలిపారు. చట్టం రూప కల్పనకు తుది రూపు ఇవ్వడానికే బీసీ మంత్రులతో కీలక భేటీ నిర్వహించామన్నారు. ఇది వరకే రెండు పర్యాయాలు బీసీ మంత్రులు సమావేశమయ్యామన్నారు. ఇప్పటికే బీసీ చట్టం ముసాయిదా కూడా సిద్ధం చేశామన్నారు. 138 కులాలకు చెందిన బీసీలను కులం పేరుతోగాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక, ఆర్థిక బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బీసీల ధన, మాన, ప్రాణాలకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా రూపొందిస్తున్నామన్నారు. 15 రకాల వేధింపులకు శిక్షలు రూపొందిస్తున్నామన్నారు. బీసీ మంత్రుల భేటీ వివరాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. దేశంనే తొలిసారిగా ఏపీలో బీసీ రక్షణ చట్టం అమలు చేయబోతున్నామన్నారు. బీసీ రక్షణ చట్టం డ్రాఫ్ట్ పై బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 జోన్లో ఉన్న బీసీ సంఘాలు, ప్రతినిధుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. , త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలు చేయనున్నామని స్పష్టం చేశారు. బీసీలకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలపాలన్నదే కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు సంకల్పమని మంత్రి సవిత తెలిపారు.

**బీసీల రక్షణమే కూటమి లక్ష్యం : మంత్రులు అచ్చెన్న, కొల్లు రవీంద్ర..** అంతకుముందు నిర్వహించిన భేటీలో బీసీ చట్టం రూప కల్పనలో తీసుకున్న జాగ్రత్తలు, నిపుణులు సూచనలు గురించి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. కేంద్ర అడ్వకేట్ జనరల్, జాతీయ బీసీ కమిషన్ సలహాలు సూచనలను కూడా ఏపీ బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టానికి తుదిరూపు ఇచ్చే క్రమంలో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలతోనూ చర్చించాలన్నారు. ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా బీసీ రక్షణ చట్టం రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్, లా జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు. .. వర్చువల్ గా పాల్గొన్న లా జాయింట్ సెక్రటరీ.

# కార్ల్ మార్క్స్ ప్రపంచానికి దిక్సూచి


- ఆయన ఆశయాలు మానవాళికి అనుసరణీయం...
- జి ఈశ్వరయ్య, వై వెంకటేశ్వరరావు



**విజయవాడ,మార్చి 14 (వార్తాప్రభ) :** పెట్టుబడిదారి విధానాలకు వ్యతిరేకంగా విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలకడానికి పెద్దఎత్తున కృషి చేసిన కార్ల్ మార్క్స్ ప్రపంచానికి దిక్సూచిగా నిలిచారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. శనివారం ప్రపంచ కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కార్ల్ మార్క్ 143వ వర్ధంతిని పుష్కరించుకుని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, సీపీయం నాయకులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన విజయవాడలోని హనుమాన్‌పేటలో గల మార్క్స్ ఎంగిల్స్ విగ్రహాలకు ఆయన పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని చౌతన్య పరిచి సమసమాజ స్థాపనే పరిస్థితులను మార్చుగలదని ఉద్బోదించిన మీ ఉన్నతమైన తత్వవేత్తని కొనియాడారు. పెట్టుబడిదారి, దోపిడీ విధానాలను రూపుమాపితే ప్రజలను సమాన హక్కులు దక్కుదాయని భావించి ప్రజలను చైతన్య పరచడంలో విజయం సాధించారని అన్నారు. విపత్కర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టులాడుతున్న ప్రపంచాన్ని బయటపడేందుకు అయన అనుసరించిన మార్గం అనుసరణీయమని తెలిపారు. సమాజంలో ఉన్న వర్గ పోరాటాలు, కార్మికుల హక్కులు, పెట్టుబడిదారీ వ్యవస్థపై విమర్శలతో ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక ఆలోచనలపై ఆయన విశేష ప్రభావం చూపారని తెలిపారు.



# సంప్రదాయబద్ధంగా దేవాన్ష్ నూతన వస్త్ర బహుకరణ వేడుక



**హైదరాబాద్,మార్చి 14 (వార్తాప్రభ) :** నారా, నందమూరి కుటుంబాలు సంస్కృతి-సంప్రదాయాలను గౌరవించడంలో ముందుంటాయి. నారా లోకేష్, బ్రాహ్మణిల ముద్దుల తనయుడు దేవాన్ష్ ధోతీ వేడుకను కుటుంబం మధ్యలో సాధారణంగా, శాస్త్రీయంగా నిర్వహించారు. తాతల మురిపెం.. అమ్మమ్మ, నాన్నమ్మల ఆశీస్సులు.. అమ్మానాన్నల ప్రేమ.. మేనమామ ఆత్మీయత.. బంధుమిత్రుల ఆశీస్సులతో .. దేవాన్ష్ నూతన వస్త్ర బహుకరణ వేడుక జరిగింది. హైదరాబాద్ నివాసంలో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య సంప్రదాయబద్ధంగా దేవాన్ష్‌కు నూతన వస్త్రాలు బహుకరించారు. సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందమయ జీవితం సాగాలని ఆకాంక్షిస్తూ దేవాన్ష్‌ను ఆశీర్వదించారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం,దొడ్డదేవరపాడు
## టెండరు ప్రకటన

తేది. 14-03-2026.

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం, దొడ్డదేవరపాడు గ్రామ పంచాయితీలో 2026-27 సంవత్సరమునకు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్ట్ పద్ధతిపై -3 (ముగ్గురు) వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు 3 వ్యక్తుల (ముగ్గురు) సప్లయి కోరుతూ ది.20-03-2026వ తేదీ ఉదయం 11 గంటలకు సీలు టెండరు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీస్ పనివేళ యందు అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం | టెండరు వివరము | టెండర్ కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | గ్రామ పంచాయితీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు-1 (ఒకరు) వ్యక్తుల సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |
| 2) | స్వీపరు-1 (ఒకరు) (ఒకరు) ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |
| 3) | ట్యాంకు ఆపరేటర్-1 (ఒకరు) ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- చెంద్యాల రామకృష్ణ**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ, దొడ్డదేవరపాడు**

**సం/- ఆర్.రాజశేఖర్**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ, దొడ్డదేవరపాడు**

## గ్రామ పంచాయితీ కార్యాలయం,పొన్నవరం
## టెండరు ప్రకటన

తేది. 14-03-2026.

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం, పొన్నవరం గ్రామ పంచాయితీలో 2026-27 సంవత్సరమునకు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్ట్ పద్ధతిపై -3 (ముగ్గురు) వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు 3 వ్యక్తుల (ముగ్గురు) సప్లయి కోరుతూ ది.20-03-2026వ తేదీ ఉదయం 11 గంటలకు సీలు టెండరు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీస్ పనివేళ యందు అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం | టెండరు వివరము | టెండర్ కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | గ్రామ పంచాయితీ ఏరియాలో మంచినీటి సరఫరా ట్యాంకు ఆపరేటర్ పనులు నిర్వహించుటకు 2 (ఇద్దరు) వ్యక్తుల సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |
| 2) | గ్రామ పంచాయితీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు 1 (ఒకరు) వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- చోడగిరి రాజేశ్వరి**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ, పొన్నవరం**

**సం/- ఆర్.రాజశేఖర్**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ, పొన్నవరం**

## దస్తావేజులు పోయినవి

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ టౌన్, గుణదల, పడవలరేవు, డోరు నెం.45-1-63 కాపురస్తుడు మడిపల్లి రాజు గారి కుమారుడు మడిపల్లి రాజకిషోర్ అను నేను నా నాయనమ్మగారైన మడిపల్లి మేరమ్మకు చెందిన విజయవాడ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిష్ట్రీ కాబడిన దస్తావేజు అనగా నెం.1053/1941గా గల విక్రయ దస్తావేజు మరియు నా తండ్రిగారైన మడిపల్లి రాజు గారికి చెందిన నెం.265/బి3/1981గా విజయవాడ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిష్ట్రీ కాబడిన వీలునామా ఒరిజినల్ దస్తావేజుతోపాటు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను బండికి తగిలించుకొని మా ఇంటి వద్ద నుండి మాచవరంలో జిరాక్సు తీయించుకునేందుకు వెళ్లు సందర్భంలో ది.05-03-2026వ తేదీన మార్గమధ్యంలో జారిపడిపోయినవి. వెంటనే చుట్టుప్రక్కల ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ ఇంటి కాగితములు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం. 9676079111



## మోపిదేవి దేవస్థానం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం..



**మోపిదేవి/అవనిగడ్డ,మార్చి 14 (వార్తాప్రభ) :** వేసవి ఎండ తీవ్రత నేపథ్యంలో మోపిదేవి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.దేవాలయం ఎదుట,ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలో ప్రజాప్రయోజనార్థం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శాస్త్రోక్తంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, సూపరింటెండెంట్ అచ్యుత మధుసూదనరావు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ టీచర్ల యొక్క సేవలు గుర్తించిన కూటమి ప్రభుత్వం



**హనుమాన్ జంక్షన్,మార్చి 14 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాని, మరియు ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు ప్రైవేట్ స్కూల్ టీచర్స్ ని పదో తరగతి పరీక్షలకు ఇన్విజిలేటర్ గా నియామకం జరగలేదు. కానీ ఈనెల 16 వ తేదీ నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 21% ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తున్న టీచర్స్ ని ఇన్విజిలేటర్ గా నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో ప్రైవేట్ స్కూల్ టీచర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అర్హత కలిగి ఉండి ఎంతో సామర్థ్యం కలిగి ఉన్న ప్రైవేటు స్కూల్ టీచర్లకి ఇది సంతోషకరమైన వార్త,ఇంకొక ముఖ్యమైన విషయం. సరిగ్గా పేపర్లు దిద్దని టీచర్లపై ఈ సంవత్సరం నుంచి కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు తెలియజేయడం చాలా సంతోషకరమైన విషయం. ప్రైవేట్ స్కూల్ టీచర్స్ ని ఇన్విజిలేటర్ గా నియమించటం సంతోషకరమని, అలాగే పదవ తరగతి పేపర్ దిద్ది విషయంలో కూడా ప్రైవేట్ స్కూల్ టీచర్లకు అవకాశం కల్పించాలని బాపులపాడు మండలం ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సెక్రటరీ మలిశెట్టి సుబ్రహ్మణ్యం కోరారు. ప్రైవేట్ స్కూల్ టీచర్స్ తరఫున గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మేకా లక్ష్మణ మూర్తి



**కాకినాడ,మార్చి 14 (వార్తాప్రభ) :** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది. అనారోగ్యం వంటి అత్యవసర పరిస్థితుల్లో పేదలకు ఇది పెద్ద ఊరటనిచ్చే పథకంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిఫార్సు మేరకు మొత్తం రూ.5,49,328 విలువైన నాలుగు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు చికిత్స ఖర్చులు వంటి అవసరాల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రజల సమస్యలను గుర్తించి వారికి సహాయం అందేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ పి.ఏ గౌరీ శంకర్, పబ్బినీడి అజయ్,బర్ల శ్రీనివాస్,జున్నూరి బాబ్జి, దొరబాబు,కోటిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు



**తిరువూరు,మార్చి 14 (వార్తాప్రభ) :** తిరువూరు మున్సిపల్ కమిషనర్ కే మనోజ మాట్లాడుతూ శ్రీయత కలెక్టర్ ఆదేశాలతో వేసవికాలంలో పట్టణంలో 20 వార్డుల్లో ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాము చింతల కాలనీ భగత్ సింగ్ కాలనీ ఎరుకల కాలనీ సుగాలి కాలనీ బైపాస్ రోడ్ లో ప్రతిరోజు వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటి సప్లై అందిస్తాము ప్రధాన ఆఫీసుల వద్ద సెంటర్లలో ప్రయాణికుల కొరకు చలివేంద్రాలు ద్వారా మంచినీటిని అందిస్తామని కమిషనర్ మనోజ తెలిపారు

## విజయవాడ తేజ ఆర్ట్స్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 17న రాష్ట్రస్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు

**గుడివాడ, మార్చి 14 (వార్తాప్రభ) :** తేజ ఆర్ట్స్ సాంస్కృతిక సంస్థ ఉగాది పండుగను పురస్కరించుకుని ఈనెల 17వ తేది మధ్యాహ్నం 2 గంటల నుంచి విజయవాడ హనుమంతరాయ గ్రంధాలయంలో రాష్ట్రస్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు నిర్వహించనున్నట్లుతేజ ఆర్ట్స్ సంస్థ అధ్యక్షుడు మూర్తిరాజు తెలిపారు.తెలుగు పాటల పోటీలలో పాల్గొనే వారు 9441362728 నంబర్లో మీ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.పోటీలలోని విజేతలకు ప్రధమ బహుమతిగా రూ. 1000లు, ద్వితీయ బహుమతిగా రూ. 700, తృతీయ బహుమతిగా రూ. 500లు మరో ముగ్గురికి 200లు చొప్పున అందచేస్తారని ప్రధాన కార్యదర్శి డి. సాంబశివరావు తెలిపారు. సాయంత్రం టి. వి. ఆర్టిస్ట్ లచే ప్రతేక ప్రదర్శన, సభా కార్యక్రమం 7.30 గంటలకు జ్యోతి ప్రజ్వలన, స్వాగత ప్రార్ధన, ముఖ్య అతిధులతో బహుమతి ప్రధానం, వివిధ రంగాలలోని నిష్ణాతులకు సన్మాన సత్కారాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## పెన్షనర్ల సంయుక్త చర్యా సమితి (జేఏసీ) చైర్మన్ గా డిఎస్ఎన్ రెడ్డి

### -ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటం





**విజయవాడ,మార్చి 14 (వార్తాప్రభ) :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల హక్కుల పరిరక్షణ, సాధికారత మరియు సంక్షేమం లక్ష్యంగా ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కార్యాచరణ సమితి (జేఏసీ) కమిటీ పని చేస్తుందని నూతన చైర్మన్ గా ఎన్నికైన డి.సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం గాంధీనగర్ లోని ఏపిఎన్జిఓ హోమ్ వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సమావేశమై జే ఏ సి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జే ఏ సి జిల్లా చైర్మన్ గా డి. సత్యనారాయణ రెడ్డి (ఏపీ ఎన్జీజీఓజిల్లా అధ్యక్షుడు), కో-చైర్మన్ లు గా పి. రమేష్ (జిల్లా కార్యదర్శి, ఏపీఎన్జీఓ సంఘం) జి. అనుగ్రహ ప్రసాద్ (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) చి. రామకృష్ణ (రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ) ఉపాధ్యక్షులుగా జి. నారాయణరావు (పెన్షనర్ల సంఘం) ఎస్.కె. నవాబ్ జాని (పీఆర్టీయూ) కె. ప్రభాకర్ (సివిల్ పెన్షనర్స్ సంఘం) జి. అజయ్ కుమార్ (మున్సిపల్ కార్పొరేషన్), ప్రధాన కార్యదర్శిగా ఎస్.డి. ఖాసిం (ఏపీటీ ఎఫ్-257), నిర్వహణ కార్యదర్శి: జి. రామకృష్ణ (ఏపీఎన్జీఓల సంఘం), సంయుక్త కార్యదర్శులుగా ఎం. అక్కిరాజు (విశ్వవిద్యాలయం), సుందరయ్య (యుటిఎఫ్) షమా బేగం (ప్రభుత్వ నర్సుల సంఘం), రవీంద్ర (ఏపీటీఎఫ్-1938) పి. నాగరాజు (పీఆర్టీయూ-డి), జి. సుదర్శనరావు (నాలుగో తరగతి ఉద్యోగులు), ఆర్. రాంబాబు (గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది), కోశాధికారిగా బి. సతీష్ కుమార్ (ఏపీఎన్జీఓ సంఘం), కార్యవర్గ సభ్యులుగా విష్ణువర్ధన్ రావు (పెన్షనర్ల సంఘం), టి. రాజేంద్ర ప్రసాద్ (పంచాయతీ కార్యదర్శుల సంఘం), పి. శ్రీనివాస్ (పర్సనల్ అకౌంట్స్ ఆఫీసర్-పీఏఓ), సందీప్ (సహకార శాఖ), శ్రీనివాస్ (ప్రజారోగ్య డిప్లొమా ఇంజనీర్ల సంఘం), వి. శ్రీనివాసరావు (వ్యవసాయ శాఖ), కె. కృపానందం (ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం) జాన్సన్ (ఖజానా శాఖ), పి.బి. పెద్దిరాజు (ఎక్సైజ్ శాఖ), కె. నరసింహారావు (ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం), కె. పాండురంగరావు (ఆంధ్రప్రదేశ్ సాంకేతిక అధికారుల సంఘం) వి. సతీష్ (పారిశ్రామిక శిక్షణ సంస్థ-ఐటీఐ), శిరీష (మహిళా, శిశు సంక్షేమ శాఖ), కె.ఆర్.ఎస్. గణేష్ (వాణిజ్య పన్నుల శాఖ) కె. అప్పారావు (సాగునీటి ఐసీ అసిస్టెంట్ల సంఘం) సిహెచ్. సాయి కిషోర్ (సాగునీటి ఎన్జీఓల సంఘం), జె.పి.కె. ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం) గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వోలు) వివిధ శాఖలు, సంఘాలకు చెందిన నాయకుల తో కార్యవర్గం ఏర్పాటైన నూతన జేఏసీ ఉద్యోగుల పక్షాన నిర్విరామంగా పోరాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఇందులో పెన్షనర్లు, పంచాయతీ కార్యదర్శులు, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, ఖజానా శాఖ, నిషేధ ు ఎక్సైజ్, జూనియర్ లెక్చరర్లు, సాంకేతిక అధికారులు, రవాణా శాఖ, మహిళా ు శిశు సంక్షేమ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, సాగునీటి శాఖ తదితర విభాగాల ప్రతినిధులు ఉన్నారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని తెలిపారు. ప్రభుత్వంతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్ల బి సాధనకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా, ఎ.కొండూరు,మార్చి 14 (వార్తాప్రభ) :** ఏ కొండూరు మండలం చైతన్య నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం నిధులతో కొనుగోలు చేసిన ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేలు తదితర పరీక్షా సామగ్రిని ఎన్టీఆర్ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు బాలాజీ నాయక్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద మరియు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని, అందరూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్యాభ్యాసానికి దారులు తెరవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ పరీక్షల ముందు విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందజేయడం అభినందనీయమని, విద్యార్థులకు ఇది ప్రోత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బంజారా సేవా సంఘం సభ్యులు విద్యార్థులకు పరీక్షలలో అనుసరించాల్సిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, బోధన సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్ సూర్య ప్రకాశరావు మృతి

### సంతాప సూచకంగా మెకానిక్, ఆటోమొబైల్ షాపులు బంద్



**అమలాపురం,మార్చి 14 (వార్తాప్రభ) :** అమలాపురంలోని శ్రీ సిద్ధి వినాయక మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ మెకానిక్ కాండ్రేగుల సూర్య ప్రకాష్ అకాల మరణం చెందారు. సూర్య ప్రకాష్ మెకానిక్స్ యూనియన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ప్రకాశరావు మృతి పట్ల మెకానిక్స్ యూనియన్ సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అమలాపురం పట్టణం, రూరల్ మండలం పరిధిలో ఈ మేరకు శనివారం మెకానిక్ షాపులతో పాటు టూ వీలర్ ,ఆటో మొబైల్ షాపులు సైతం అన్నీ మూసివేసి పూర్తి స్వచ్ఛందంగా బందు పాటించారు. అనంతరం స్థానిక గడియారం స్తంభం సెంటర్లో జరిగిన సంతాప సభలో ప్రకాశరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సాధనాల సత్తిబాబు, పట్నాల రమణ, కాండ్రేగుల కృష్ణ,నల్లా శ్రీనివాస్,గోకరకొండ పూర్ణ బాల,గుమ్మళ్ళ శ్రీను,కూర్మా నరసింహరావు, పెదపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే పొదుపు, పారిశ్రామిక అభివృద్ధి పై దృష్టి సారించాలి



**కాకినాడ,మార్చి 14 (వార్తాప్రభ) :** విద్యార్థి దశ నుండే పొదుపు పట్ల అవగాహన కల్పించుకుంటూ, పారిశ్రామిక అభివృద్ధి వైపు దృష్టి సారించాలని రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్(రాంప్) స్కిల్ డెవలప్మెంట్ లాంటి కోర్సులను ఇంకా ఎన్నో నేర్చుకోవాలి, తెలుసుకోవాలని రామారావు పేట సంజీవ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భువన్ సూచించారు.సంజీవ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భువన్ కళాశాలలో గురువారం విద్యార్థులకు రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్(రాంప్) ప్రోగ్రాం ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించారు. బ్యాంకర్లు, ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంకితభావం, క్రమశిక్షణ,మంచి ప్రవర్తన కూడా అలవర్చుకోవాలని వినోద్ కుమార్ వివరించారు. కళాశాల స్థాయి నుండి విద్యార్థులు భవిష్యత్తు పట్ల మక్కువ కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ భువన్ మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులకు రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్(రాంప్) స్టడీ మెటీరియల్ను స్టేట్ బ్యాంకు అధికారులు చేతులు మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ సుందర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపి ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ పుట్టినరోజు వేడుక



**చల్లపల్లి/అవనిగడ్డ,మార్చి 14 (వార్తాప్రభ) :** ఏపి ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ జన్మదినోత్సవాన్ని శనివారం ఆ సంఘ చల్లపల్లి యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై నిరంతరం శ్రమించే, ఉద్యోగుల ఆశాజ్యోతిగా విద్యాసాగర్ ఒక్కరే రాష్ట్రంలో ఏకైక నాయకులని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ చల్లపల్లి యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు పేర్ని మాధవేంద్రరావు, దుర్గా ప్రసాద్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఘంటసాల కృష్ణమోహన్, యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట సుధాకర్, సంఘనాయకులు తూము శ్రీనివాస్, పెనుమూడి వెంకటేశ్వరరావు, సాంబశివరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట,మార్చి 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన కోమటి జయరాంకు జరిగిన ఘన సన్మాన కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లభనేని గిరిబాబు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ కోమటి జయరాం నార్త్ అమెరికాలో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను మరింతగా పెంచుతూ అక్కడి తెలుగు సమాజంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్రుల సమస్యలు పరిష్కరించడం ఆంధ్రప్రదేశ్కు పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాలలో ఆయన సమర్థవంతంగా పనిచేస్తారన్నారు . సన్మాన సత్కార సంబరాల కార్యక్రమంలో పలువురు ప్రవాసాంధ్రులు, సామాజిక ప్రముఖులు, తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు సకల సౌకర్యాలు అందిస్తున్నాం

### -మండల విద్యాశాఖ అధికారి కే శంకరరావు



**విస్సన్నపేట,మార్చి 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో రెడ్డిగూడెం మండలం కూనపు రాజు పర్వ హై స్కూల్ 10వ తరగతి విద్యార్థులను కలుపుకొని 1068 మందికి ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేందుకు సకల సౌకర్యాలతో సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి కే శంకరా రావు మీడియా సమావేశంలో తెలియజేశారు

## చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి



**హైదరాబాద్,మార్చి 14 (వార్తాప్రభ) :** భారతీయ వారసత్వాన్ని కాపాడే దిశగా చేనేత కళను ప్రోత్సహించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారతీయ సంప్రదాయాలను, చేతి వృత్తి నైపుణ్యాన్ని గౌరవిస్తూ 'తారా వీవ్స్' పేరుతో సరికొత్త బ్రాండ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. ముగ్గురు మహిళా వ్యవస్థాపకులు ప్రశాంతి, స్వర్ణ బిందు, ఉష సంయుక్తంగా ప్రారంభించిన ఈ బ్రాండ్ తొలి విక్రయ కేంద్రాన్ని హైదరాబాద్లోని శ్రీనగర్ కాలనీలో శనివారం ఏర్పాటు చేశారు. సంప్రదాయం, నాణ్యతను మేళవించి ప్రతి మహిళా ప్రత్యేకంగా కనిపించేలా అద్భుతమైన చీరలను అందించడమే లక్ష్యంగా ఈ సంస్థను ప్రారంభించినట్లు వారు తెలిపారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రసిద్ధ చేనేత రకాలైన బనారస్, ఉప్పాడ, టుసార్, మట్కా, పోచంపల్లి, గద్వాల్, పితాని, పటోల వంటి వైవిధ్యభరితమైన చీరలను ఇక్కడ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

## నిర్దేశించిన ప్రాధాన్యతా రంగాలకు మాత్రమే ఎల్పీజీ గ్యాస్ కలెక్టరు ఆర్.మహేష్



**అమలాపురం,మార్చి 14 (వార్తాప్రభ) :** ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధ నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యతా రంగాలకు మాత్రమే ఎల్ పిజి నిరంతరాయంగా సరఫరా చేయాలని ఇతర రంగాలకు మళ్లింపును నిలుపుదల చేయాలని డీలర్లను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ ఆదేశించారు. శనివారం స్థాని కలెక్టరేట్ నుండి జిల్లాలోని 25 గ్యాస్ సమావేశం నిర్వహించి గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా ప్రభుత్వ ఆదేశాలను పాటించాలన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్పిజి గ్యాస్ డీలర్లు గృహ వినియోగదారులకు సరఫరా లో కీలక భూమిక పోషించాలన్నారు ప్రస్తుతం ఉన్న LPG సరఫరా పరిస్థితి గురించి మీ అందరికీ బాగా ఆకలింపు చేసుకుని ప్రభుత్వానికి పూర్తిగా సహకరించాలని కోరారు ముందుగా దేశీయ LPG కి ఖచ్చితంగా కొరత లేదని స్పష్టం చేశారు. అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు తమ యూ నిట్ల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలు పానిక్ బుకింగ్లో పాల్గొన వద్దని సూచించాలన్నారు. ఈ రకమైన పానిక్ బుకింగ్ కృత్రిమ కొరతకు దారి తీస్తుందన్నారు. గృహ అవసరాలకు కొరత లేదని మరియు పానిక్ బుకింగ్ను కూడా నివారించాలని సూచించారు. ప్రభుత్వం గృహ రంగానికి LPG నిరంతరాయంగా సరఫరా చేయడానికి కట్టుబడి ఉందన్నారు.జిల్లా సంక్షేమ శాఖల హెచ్ఓడీలకు ఎల్పిజి నిరంతరాయంగా సరఫరా చేయబడు తుందని భరోసాని ఇచ్చారు సంక్షేమ శాఖలు డిఎస్ఓతో సమన్వయం చేసుకోవాలన్నారూ.మిడ్-డే-మీల్ పథకాలు మరియు అంగన్వాడీ పథకాలకు న్రూ+ సిలిండర్ల నిరంతర సరఫరా జరుగుతుంద న్నారు ఐజూూ మరియు PD ICDS ఐూూతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఆరోగ్య సంరక్షణ రంగానికి కూడా సరఫరాలు కొనసాగుతాయన్నారు. DMHO, DCHS మరియు ఆరోగ్యశ్రీ సమన్వయకర్త అన్ని ఆసుపత్రులు మరియు సంబంధిత సంస్థలకు సందేశం వెళ్లాల న్నారు అన్ని పనులు సజావుగా జరగడానికి వీలుగా కలెక్టరేట్లో 9441692275 ఫోన్ నంబర్తో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింద న్నారు.ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 08:00 గంటల నుండి రాత్రి 08:00 గంటల వరకు పనిచేస్తుందన్నారు. వినియోగ దారులు ఈ నంబర్కు కాల్ చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయ వచ్చునన్నారు. జిల్లా పరిపాలనతో చేయి చేయి కలిపి పనిచేయాలన్నారు. సేల్స్ అధికారులు, వారు వారంలో రెండు రోజులు జిల్లాలో పర్యటించి, ఎల్పీజీ ఏజెన్సీలను విస్తృతంగా తనిఖీ చేసి, ఉల్లంఘనను గమనించిన చోట చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు నిరంతర సరఫరాను నిర్ధారించడానికి, భయపడకుండా బల్క్ సందేశాలు పంపబడతా యన్నారు.అధికారులతో కూడిన ఎల్పీజీ మానిటరింగ్ టీం వాట్సాప్ గ్రూప్ను రూపొందించి ఎప్పటిక ప్పుడు ఫోటోలతో కూడిన సమాచారం తెలియజేయాలన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్లు కీలక పాత్ర పోషించాలనీ వ మండల స్థాయిలో ఒక కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసి, ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కంట్రోల్ రూమ్ నంబర్కు తెలపాలన్నారు. హోటళు ్ళ,రెస్టారెంట్లు, హోటళ్ళు, రిసార్ట్లు, పెద్ద క్యాటరింగ్ సంస్థలకు రోజువారీ తనిఖీలు నిర్వహించాలన్నారు. డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నట్లు గమనించినట్లయితే, వాటిని స్వాధీనం చేసుకుని 6ఎ కేసులు నమోదు చేయాలన్నారు. హాస్టళు ్ళ,పాఠశాలలు, అంగన్వా డీలను సందర్శించి వారిలో విశ్వాసాన్ని నింపాలన్నారు. గృహ ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య రంగానికి మళ్లించడం ఖచ్చితంగా నిషేధించబడిం దన్నారు.పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ అధికారులతో కూడిన బృందాలు, అన్ని రకాల ఆహార తయారీ వ్యాపార సంస్థలను తీవ్రంగా తనిఖీ చేసి అవసరమైన చోట కేసులను బుక్ చేస్తాయ న్నారు.అందరి సమన్వయంతో విధులను అంకితభావం, చిత్తశుద్ధితో నిర్వర్తించి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గృహ అవసరాలకు సమృద్ధిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు పెద్ద ఆధారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**-కాంగ్రెస్ నాయకులు మార బోయిన అనీల్ కుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,మార్చి 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండలో సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ శనివారం తన కార్యాలయంలో బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజలకు వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తోందన్నారు.రెండేళ్లలో లక్షలాది మందికి కోట్ల రూపాయల సహాయం అందించబడిందని తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు పెద్ద ఆధారంగా నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోర్ట్ వివాదం ఉన్న భూమిలో వ్యాపారాలు


**అనుమతులు లేని భూముల్లో వ్యాపారాలు ఎలా సాధ్యమవుతున్నాయి**
**అధికారులు అండదండలు ఉన్నాయా**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, నగరం నడిబొడ్డున వివాదంలో ఉన్న భూమిలో వ్యాపారాలు ధనార్జన ధ్యేయంగా అమాయకులను నమ్మించి గొంతు కోస్తున్న రియాల్టర్లు కోర్టు కేసుల్లో ఉన్న భూమిలో దర్జాగా వ్యాపారాలు చేస్తున్నారట ఈ మధ్యనే ఆ భూముల్లో కోర్టు వివాదాలు ఉన్నాయంటూ బ్యానర్లు కట్టి కత్తి ఇరువర్గాల మధ్య గొడవలు జరుగుతున్నాయి అన్నట్టు సమాచారం ఆ వివాద భూమిలో ప్లాట్లు ఇల్లు కొనుక్కున్న ప్రజలు తలలు పట్టుకుంటున్నారట మరి వారి పరిస్థితి ఏంటి? కోర్టు వివాదంలో ఉన్న భూమిలో దర్జాగా వ్యాపారం చేస్తున్న రియాల్టర్లకు అధికారులు అండగా నిలుస్తున్నారట (కమర్షియల్ యాక్టివిటీస్) చేపట్టడం అత్యంత ప్రమాదకరం. కోర్టు కేసులు, యాజమాన్య వివాదాలు ఉంటే, ఆ భూమిపై చేసే నిర్మాణాలు, వ్యాపారాలు చట్టపరమైన చర్యలకు, కూల్చివేతలకు దారితీయవచ్చు. స్థిరాస్తి వ్యాపారం, తాత్కాలిక నిర్మాణాలు వంటివి చట్టానికి లోబడి ఉండవు, కాబట్టి న్యాయపరమైన సలహాలు తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలి.

**వివాదాస్పద భూమిలో వ్యాపారాల వల్ల కలిగే నష్టాలు:**కూల్చివేతలు: వివాదాస్పద భూమిలో ఏర్పాటు చేసిన నిర్మాణాలు హైడ్రా వంటి సంస్థల ద్వారా కూల్చివేతకు గురయ్యే ప్రమాదం ఉంది.చట్టపరమైన చర్యలు: యజమాని స్పష్టంగా లేని భూమిలో వ్యాపారం చేయడం అంటే చట్టపరమైన చిక్కులను కొనితెచ్చుకోవడమే. ప్రజలారా ఇకనైనా భూమి కొనేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి కొనండి గుడ్డిగా నమ్మకండి

# అతి సర్వత్ర వర్జయేత్!!




అతిగా తినవద్దు... పొట్ట ఏనుగులా పెరుగుతుంది,
బటన్ ఊడి పక్కోడి కన్ను తగులుతుంది!
బిర్యానీ ప్లేటు కనిపిస్తే బ్రేకులు వేయవు,
చివరికి గ్యాస్ సిలిండర్‌లా మారి గాలిలో తేలుతావు!!
అతిగా నిద్రించవద్దు... కుంభకర్ణుడు కుళ్ళుకుంటాడు,
నీ కోరకల దెబ్బకు పక్కోడు పారిపోతాడు!
పొద్దున పది దాటినా పరుపు వదలవు నువ్వు,
మంచానికి మేకులా తగిలితే... ఇక ఎప్పటికీ లెగవు!!
అతిగా కాలయాపన... కాలం నిన్ను తన్నకముందే,
ఫోన్లో రీల్స్ చూస్తూ లోకాన్ని మరువకు అప్పుడే!
పని రేపు చేద్దాంలే అంటూ వాయిదాలు వేస్తే,
నీ జాతకం చివరికి గోడ మీద ఫోటో అవుతుంది చూస్తే!!
అతిగా వాగవద్దు... మాటలు కోటలు దాటుతాయి,
ఎదుటివాడి చెవి రంధ్రాలు మూసుకుపోతాయి!
అందరూ తలలు ఊపుతున్నారంటే అది విజ్ఞానం కాదు,
నిన్ను భరించలేక పడుతున్న బాధ... అది వినోదం కాదు!!
అతిగా ఆశపడకు... గాలిలో మేడలు కట్టకు,
రియాలిటీ చెక్ చేసుకోకుండా అప్పులు చేయకు!
అతి సర్వత్ర వర్జయేత్ అని పెద్దలు ఊరకనే అనలేదు,
అతి చేస్తే ఏ గతీ ఉండదని... నీకూ తెలియదా తమ్ముడూ!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# కార్పొరేట్ లుక్‌లో "ఆర్.ఎం.సి."!!

● కార్యాలయ ఆవరణలో ప్రకృతి రమణీయత ● చెత్తను బయట పారేస్తే జరిమానాలు తప్పవు ● త్వరలోనే బాక్స్ డ్రెయిన్ నిర్మాణం ● మేయర్ మహంకాళి స్వామి




**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 14 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణను కార్పొరేట్ కార్యాలయ తరహాలో సుందరంగా తీర్చిదిద్దుతామని మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఈ మేరకు శనివారం 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కార్యాలయ శుభ్రత కోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను ఆయన ప్రారంభించి, కార్యాలయ పరిసరాల్లో ఉద్యానవనాలు పెంచాలని, లోపల ఫైళ్లను క్రమపద్ధతిలో ఉంచాలని సూచించారు. అంతకుముందు డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్యతో కలిసి 52వ డివిజన్‌లో పర్యటించిన మేయర్, మురుగు కాలువల పూడికతీత పనులను పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సహకారంతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం, రోడ్ల పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేసే వారికి జరిమానాలు విధిస్తామని హెచ్చరిస్తూ, స్వచ్ఛ రామగుండం సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఇదే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులను కలిసి, స్థలం ఉన్న పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టడం ఎమ్మెల్యే ఆశయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, ఇంజనీర్లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# మైనారిటీల గుండెల్లో కేసీఆర్!!

● ఘనంగా రంజాన్ తోఫా పంపిణీ ● అక్రమార్కుల పీడకల బిఆర్ఎస్ ● ముస్లింల ఉపాధి దెబ్బతీస్తున్న ఎమ్మెల్యే ● అభివృద్ధి పేరిట అరాచకం ● బూడిద దందా.. కోట్లాది రూపాయల కుంభకోణం ● వ్యాల్ల హరీష్ రెడ్డి





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 14 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖనిలోని ఒక ఫంక్షన్ హాల్‌లో విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.....కేసీఆర్ కి ముస్లిం మైనారిటీలన్నా, నిరుపేదలన్నా అమితమైన ప్రేమ అని, అందుకే షాదీ ముబారక్, రంజాన్ తోఫా వంటి పథకాలతో వారిని ఆదుకున్నారని కొనియాడారు. అయితే రామగుండంలో ప్రస్తుత ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ముస్లింల ఉపాధిని దెబ్బతీస్తున్నారని, ఎన్టీపీసీ విస్తరణ పేరుతో సుమారు 30 ముస్లిం కుటుంబాలను రోడ్డున పడేశారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలుస్తుంటే, మరోవైపు ఇక్కడి ఎమ్మెల్యే అక్రమ బూడిద దందాతో కోట్లు సంపాదిస్తూ, పేదల గూడు చెడగొడుతున్నారని విమర్శించారు. తన సేవా కార్యక్రమాలను చూసి ఓర్వలేక తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ప్రశ్నించే వారిని బెదిరిస్తున్నారని, కానీ బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రామగుండం యువత కోసం తాను ఐటి టవర్ నిధులు మంజూరు చేయించానని, భవిష్యత్తులో మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమీలుద్దీన్ అహ్మద్, జాహిద్ పాషా, తస్నీం బాను వంటి పలువురు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్





**శేరిలింగంపల్లి,మార్చి 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్‌లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో రాజాగోపుర శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.బ్రహ్మశ్రీ కన్నేపల్లి శివరామ చంద్రమూర్తి గురువు స్వయం పర్యవేక్షణలో వేదవిధుల ప్రకారం బ్రాహ్మణోత్తములు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మహోత్సవంలో పిఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ వేదపండితుల వేదఘోషల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయిందన్నారు.భక్తులు భారీగా తరలివచ్చి దర్శనం చేసుకుని భక్తిశ్రద్ధలతో శ్రీరాముని ఆశీస్సులు పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పురప్రముఖులు,సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,స్థానికులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సందర్శకులను ఆకట్టుకుంటున్న "గాంధీ శిల్ప బజార్ హస్త కళా ప్రదర్శన"





**మాదాపూర్,మార్చి 14 (వార్తాప్రభ):**మాదాపూర్ శిల్పారామంలో డెవలప్మెంట్ కమిషనర్ హ్యాండీక్రాఫ్ట్స్,మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "గాంధీ శిల్ప బజార్" హస్తకళా ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంటోంది.బాతిక్, కలంకారీ,మధుబని పెయింటింగ్‌లు,టెర్రకోట జ్యువెలరీ,వెదురు బుట్టలు తదితర హస్తకళా ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కుమారి ఇంద్రాణి, ఉదయ్ కృష్ణ కూచిపూడి నృత్యం ప్రదర్శించగా, రమ్య ప్రదీప్, డా. ఆనంద్ మీనన్, శారణ్య భరతనాట్య ప్రదర్శనతో ప్రేక్షకులను మెప్పించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ నాట్య గురువు చైతన్య కుసుమ ప్రియ ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను అభినందించారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడితో రాష్ట్ర అధికార ప్రతినిధి రవి కుమార్ భేటీ




**శేరిలింగంపల్లి,మార్చి 14 (వార్తాప్రభ):**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ బాధ్యత తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల సమస్యలపై గళమెత్తుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తొందరలో జరగనున్న జిహెచ్ఎంసి ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఎక్కువ డివిజన్లలో బీజేపీ విజయాన్ని సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## వార్తా ప్రభ
# హైదరాబాద్

# తిరుమల సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే!!

● 7 శనివారాలు స్వామి సేవలోనే
● వెంకటేశ్వరుని ఆశీస్సులతో రామగుండానికి మంచి రోజులు రావాలి ● నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా వర్ధిల్లాలి
● కోరుకంటి చందర్




**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 14 వార్తాప్రభ ప్రతినిధి** రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని తన భక్తిని చాటుకున్నారు. ఏడు శనివారాల పాటు స్వామివారి సేవలో గడపాలనే సంకల్పంతో 2వ శనివారం తిరుమల సన్నిధికి చేరుకున్న ఆయన, కలియుగ దైవమైన వేంకటేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... స్వామివారి ఆశీస్సులతో రామగుండం నియోజకవర్గానికి మంచి రోజులు రావాలని, ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తన ఆధ్యాత్మిక యాత్ర కొనసాగుతుందని, ఈ పవిత్ర సేవ ద్వారా లభించే మానసిక ప్రశాంతతతో ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని ఆయన ఆకాంక్షించారు. చందర్ పర్యటనకు సంబంధించిన వార్త ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది.

# కొండా విజయ్ కుమార్ సేవలు ప్రశంసనీయం

**కాంగ్రెస్ నేత మిర్యాల రాఘవ రావు**




**శేరిలింగంపల్లి,మార్చి 14 (వార్తాప్రభ):**హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు ప్రశంసనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు అన్నారు.సమాజానికి తనవంతుగా సేవ చేయాలనే మానవతా దృక్పథంతో అన్నదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 175వ వారం అన్నప్రసాద కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు, యువనాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్‌తో కలిసి ప్రజలకు అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా మిరియాల రాఘవ్ రావు మాట్లాడుతూ ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి భోజనం చేయడం అరుదుగా జరిగే విషయం అని అన్నారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా హోప్ ఫౌండేషన్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసి సేవ చేయడం అభినందనీయమని తెలిపారు. సమాజ సేవలో ముందుండి పనిచేస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్‌తో పాటు సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,హోప్ ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ముఖ్య ఆధారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**-కాంగ్రెస్ నాయకులు మార బోయిన అనీల్ కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి,మార్చి 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండలో సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ శనివారం తన కార్యాలయంలో బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజలకు వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తోందన్నారు.రెండేళ్లలో లక్షలాది మందికి కోట్ల రూపాయల సహాయం అందించబడిందని తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు పెద్ద ఆధారంగా నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## జనసేన- డిసైడింగ్ ఫ్యాక్టర్ గా !

ఏపీ రాజకీయాల్లో జనసే అతి కీలకమైన పార్టీగా ఉంది. ఈ మాట రాజకీయ విశ్లేషకులు సైతం చెబుతారు. జనసేన లేని ఏపీ రాజకీయాన్ని ఊహించుకోవడం వర్తమానంలో బహు కష్టం. ఏ పార్టీ అధికారంలో ఉండాలో ఏ పార్టీ గద్దె దిగి దూరంగా జరగాలో జనసేన నిర్ణయిస్తోంది. అలా డిసైడింగ్ ఫ్యాక్టర్ గా ఏపీ రాజకీయాల్లో జనసేన నిలిచింది. ఏపీలో ప్రధాన రాజకీయ పార్టీల జాతకాలను తారు మారు చేసే సత్తాను కలిగి ఉన్న జనసేన పాత్రను ఎవరూ ఏ మాత్రం విస్మరించేనిదిగా ఉంది. జనసేనను కాదనుకుంటే అధికారం లేదనుకున్నట్లే అని విభజన ఏపీలోని గడచిన మూడు ఎన్నికలూ నిరూపించాయి. ఇక జనసేన పార్టీ అన్నది పవన్ ఆవేశం నుంచి పుట్టింది. సినీ నటుడిగా మంచి హిట్ల మీద ఉన్న పవన్ కళ్యాణ్ 2014 మార్చి 14న హైదరాబాద్ లో కీలక సమావేశం పెట్టి చేసిన బిగ్ సౌండ్ జనసేన. తాను ఒక్కడిగా వేదిక మీదకు వచ్చి గంటన్నర సేపు మాట్లాడారు, ఆనాటి ఉమ్మడి ఏపీ విభజన రాజకీయాల నుంచి అనేక అంశాలను ఆయన ప్రస్తావించారు. ఒక్కొక్క మాట నిప్పు కణికగా మారింది. ఉమ్మడి ఏపీలోని నాటి ఎనిమిది కోట్ల మంది మనసులను అది తాకింది. పవన్ అలా ఒక నిర్ణయాత్మకమైన శక్తిగా రాజకీయంగా ప్రకటన చేసిన రోజే ఆవిర్భవించారు విభజన ఏపీలో నాటి పరిస్థితి చూస్తే వైసీపీ మంచి ఊపు మీద ఉందనిపించింది. ఇక అధికారం ఆ పార్టీదే అన్నది అంతా అనుకున్న నేపథ్యం ఉంది. ఈ పరిస్థితుల్లో పవన్ జనసేన పెట్టిన వెంటనే గుజరాత్ వెళ్ళి ఆనాటి ముఖ్యమంత్రి బీజేపీ తరపున ప్రధాని అభ్యర్ధి అయిన నరేంద్ర మోడీని కలిశారు. బీజేపీకి ఆయన మద్దతు ప్రకటించారు. ఆ తరువాత టీడీపీతో కూడా స్నేహ హస్తం చాటారు. అలా మూడు పార్టీలు కలసి 2014 ఎన్నికల్లో జనంలోకి వెళ్ళాయి. తొలి ఎన్నికల్లో పవన్ జనసేన పోటీ చేయలేదు, మద్దతుగా నిలిచారు. విస్తృతంగా ప్రచారం చేసి పెట్టారు. దాంతో ఏపీలో బంపర్ మెజారిటీతో టీడీపీ బీజేపీ కాంబో గెలిచింది. ఇక 2019 నాటికి టీడీపీకి బీజేపీకి దూరంగా జనసేన జరిగింది. అలా కూటమి ఓట్లలో భారీ చీలిక వచ్చింది. ఆ నేపథ్యం అంతా వైసీపీకి ఎంతగానో ఉపయోగపడింది. వైసీపీ 151 సీట్లతో అద్భుతమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. దానికి పరోక్ష కారణం పవన్ అన్నది విస్మరించి వైసీపీ నేతలు అధినాయకత్వంతో సహా పవన్ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ వచ్చారు. అయిదేళ్ళూ పవన్ వారికి టార్గెట్ అయ్యారు. అలా జనసేనను ఏమీ కాకుండా చూశారు లైట్ తీసుకున్నారు. దాంతో ఏపీలో కూటమి పునరేకీకరణ మొదలైందిఇక 2024 ఎన్నికల్లో కలసి పోటీ చేయాలన్నది పవన్ నిర్ణయం దానికి అటు బీజేపీ ఇటు టీడీపీ కూడా కలిసి రావడంతో 2024 ఎన్నికల ఫలితాలు అదిరిపోయే రేంజిలో వచ్చాయి. ఈ కూటమి పిడికిలి బిగిస్తే ఎలా ఉంటుందో వైసీపీకి తెలియచేసిన ఎన్నికలు అవి. 95 శాతం స్ట్రైక్ రేటు తో కూటమి పార్టీలకు సీట్లు దక్కాయి. ఓటు షేర్ కూడా 56 శాతానికి పైగా వచ్చింది. 21 సీట్లకు 21 జనసేన గెలుచుకుని రికార్డులు బద్ధలు కొట్టింది. అలా జనసేన చేయి కలిపితే ఎలా ఉంటుందో ఎదురు తిరిగితే ప్రత్యర్ధులకు స్థానం ఎక్కడ ఉంటుందో తెలియచేసిన ఎన్నికలుగా 2024 ని చెప్పుకోవాల్సిందే.


## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం...



**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,తను నమ్మిన సిద్ధాంతాల కోసం జనసేన పార్టీ స్థాపించారని ఆ పార్టీ కార్పోరేటర్ మహదేవ్ అప్పాజీ పేర్కొన్నారు. శనివారం చిట్టి నగర్ సెంటర్లో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. జనసేన కార్పొరేటర్లు అత్తులూరి ఆదిలక్ష్మి, మహదేవ్ అప్పాజీ రావు, మరుపిళ్ళ రాజేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరై కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు, వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా మహదేవ అప్పాజీ మాట్లాడుతూ న తను నమ్మిన సైద్ధాంతిక రాజకీయాల కోసం, రాష్ట్ర ప్రజలకు నిస్వార్ధమైన ప్రజా పరిపాలన అందించాలనే ఉన్నత లక్ష్యంతో తమ అధినేత కే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అత్తులూరి పెద్ద బాబు, పులిచేర్ల రమేష్ తో పాటు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## కోమటి జయరాం సేవలు స్ఫూర్తిదాయకం

**-ఘనంగా సత్కరించిన డా. నల్లాని రాజేశ్వరి**



**విజయవాడ, మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉత్తర అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, 'తానా' పూర్వ అధ్యక్షులు కోమటి జయరాం సాగిస్తున్న నిరంతరసేవలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ సామాజికవేత్త, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ నల్లాని రాజేశ్వరి అన్నారు. విజయవాడ మురళీ రిసార్ట్స్ లో శనివారం జరిగిన జయరాం అభినందన సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కోమటి జయరాంకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి, జ్ఞాపిక ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ నల్లాని మాట్లాడుతూ, ప్రవాసాంధ్రుల వారధి కోమటి జయరాం అని ప్రశంసించారు. ఆయన పేరు తెలియని తెలుగు వారు ఉండరని, వ్యక్తిగా మొదలై ఒక శక్తిగా మారిన కోమటి జయరాం ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఎంతో సింపుల్ వుంటూ, అంతకంటే నిండైన వ్యక్తిత్వం.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం ఆయనకే సాధ్యమన్నారు. ఆ వ్యక్తిత్వం వెనుక తన తల్లిదండ్రులు నేర్పిన పట్టుదల ఉందని, ఆ మనస్తత్వం వెనుక భవిష్యత్ తరాల గురించి ఆలోచన ఉందని పేర్కొన్నారు. సాయం కావాలంటే స్పందించే ఎమోషన్ ఉందని, ఇవన్నీ కలబోసిన అరుదైన వ్యక్తిత్వమే కోమటి జయరాం ప్రత్యేకత అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా మైలవరం నియోజక వర్గంలోని వెల్వడం కోమటి జయరాం స్వగ్రామమని, కోమటి భాస్కర్ రావు, కమలమ్మ దంపతులకు మొదటి సంతానమని వివరించారు. తండ్రి భాస్కరరావుకు సుధీర్ఘ రాజకీయ నేపథ్యం ఉందని, వరుసగా పదిహేనేళ్లపాటు సమితి ప్రెసిడెంట్ గా, ఒకసారి ఎమ్మెల్యేగా, మార్క్ ఫెడ్ ఛైర్మన్ గా పనిచేసిన అనుభవం ఆయన సొంతమన్నారు. అమెరికాలోనే ఎంబిఏ పూర్తిచేయడం జయరాం కెరీర్ లో కీలక మలుపన్నారు. 1980ల్లోనే అమెరికా వెళ్లడమనే మాట వింటుంటేనే ఆశ్చర్యంగా ఉందన్నారు. పట్టుదలతో ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి నిరూపించిన జయరాం ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

# బుడమేరు కాలువలో విస్తృత స్థాయిలో యాంటీ లార్వా ఆపరేషన్లు

**దోమల నివారణకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు**





**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో దోమల వ్యాప్తిని నియంత్రించేందుకు బుడమేరు కాలువలో విస్తృత స్థాయిలో ఆంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు బయాలజిస్ట్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుడమేరు కాలువలో పెరిగిన గుర్రపుడెక్కలు ట్రాక్టర్ మెషిన్ సహాయంతో తొలగించారు. కాలువలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను బోట్ల సహాయంతో పూర్తిగా తొలగిస్తూ పరిశుభ్రత చర్యలు చేపట్టారు.దోమల పెరుగుదలకు కారణమయ్యే లార్వాను పూర్తిగా నిర్మూలించేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించారు. డ్రోన్ సాయంతో కాలువ గట్లు మరియు చేరుకోలేని



ప్రాంతాల్లో ప్రత్యేక యం ఎల్ ఆయిల్ స్ప్రే చెయ్యడం ద్వారా అక్కడ ఉన్న లార్వాను నిర్మూలించే చర్యలు చేపట్టారు. ఈ చర్యల ద్వారా దోమల ఉత్పత్తిని ప్రారంభ దశలోనే అడ్డుకోవడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.విజయవాడ నగరంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు నగరపాలక సంస్థ నిరంతరం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అందులో భాగంగా కాలువలు, నీటి నిల్వ ప్రాంతాలు, మురుగునీటి మార్గాలు వంటి ప్రాంతాల్లో యాంటీ లార్వా చర్యలు క్రమం తప్పకుండా చేపడుతున్నట్లు తెలిపారు.నగర ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణ చర్యల్లో నగరపాలక సంస్థకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగం పై అవగాహన కల్పిస్తున్న ఎన్.టి.ఆర్.జిల్లా ట్రాఫిక్ పోలీసులు.

**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలో రోడ్డు భద్రతను పెంపొందించడానికి మరియు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. శ్రీమతి షేక్ షిరిన్ బేగం ఐ.పి.ఎస్. సూచనల మేరకు ఏ.సి.పి.వంశీధర్ గౌడ్ పర్యవేక్షణలో నాల్గవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు వారి సిబ్బందితో కలిసి వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో శనివారం ఎనికేపాడు వద్ద వాహన తనిఖీలను నిర్వహిస్తూ హెల్మెట్ వినియోగించని వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకత ను తెలుపుతూ అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా ముఖ్య కూడళ్ళలో సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారిపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రతి రెండు చక్రాల వాహనదారుడు తన భద్రతతో పాటు తన కుటుంబ సభ్యుల కోసం కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




సందేశం:"హెల్మెట్ ధరించండి -- సురక్షితంగా ప్రయాణించండి -- మీ ప్రాణాలను కాపాడుకోండి. అంటూ ప్రజలకు సలహా ఇచ్చారు.

# అల్లాహ్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని )**

**భవానిపురం లో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ**

**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అల్లాహ్ దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని 42,43 డివిజన్లకు చెందిన మైనారిటీ కమిటీల ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాల వారికి రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం శనివారం భవానీపురంలోని నగరపాలక సంస్థ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ ముందుగా పేద ముస్లిం కుటుంబాల వారికి రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు.అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాహు కృప కోసం ప్రార్థనలు చేస్తారన్నారు. ప్రతి ముస్లిం రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. రంజాన్ మాసంలో వేద ముస్లిం కుటుంబాల వారికి చేయూతనిచ్చేలా రంజాన్ కిట్లను పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన మైనారిటీ నాయకులు ఆలీ, నజీబ్ మిత్ర బృందాన్ని ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, క్లస్టర్ ఇంచార్జి, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, మార్కెట్ యార్డ్ కమిటీ ఉపాధ్యక్షులు పాల మాధవ, ఆయా డివిజన్ల టిడిపి అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, రాంబాబు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష, టిడిపి మైనార్టీ సెల్ నాయకులు షాబుద్దీన్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.







# విజయవాడ మతసామరస్యానికి ప్రతీక

## ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భిన్నత్వంలో ఏకత్వంగా మతసామరస్యానికి ప్రతీకగా విజయవాడ నగరం నిలుస్తుందని పార్లమెంట్ సభ్యులు కేసీఆర్ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు శనివారం అమ్మ సేవా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆర్ మాధవ్ ఆధ్వర్యంలో చిట్టి నగర్ ఈద్గా నందు పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి టిడిపి మైనార్టీ నేత ఫతావుల్లాతో కలిసి పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకన్నా వయసులో చిన్నవాడైన ఆర్ మాధవ్ అమ్మ సేవ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి నిత్యం పేదలకు సేవలు అందించడం అభినందనీయం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. విజయవాడ నగరం మతసామరస్యానికి నిలువుటద్దంలా నిలబడటం గర్వంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రజలు రంజాన్ ఉగాది పర్వదినాలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు.

## నేషనల్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం



**రెడ్డిగూడెం, మార్చి 14,(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు , ప్రధాన మంత్రి పంట బీమా పథకం, వాతావరణ ఆధారిత పంట బీమా పథకం మరియు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాల గురించి రైతులకు సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా చీజణజ రీజనల్ డైరెక్టర్ ఎస్. గోస్వామి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పంట బీమా పథకాలు, రైతు రుణ సౌకర్యాలు మరియు వాతావరణ ఆధారిత పంట బీమా ద్వారా రైతులు ఆర్థిక భద్రత పొందవచ్చని తెలిపారు. PACS అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ సమావేశంలో రెడ్డిగూడెం ్రాజూ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి , పార్టీ యువ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు , రంగాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి , రెడ్డిగూడెం తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ తోర్లపాటి సోమేశ్వరరావు , రెడ్డిగూడెం గ్రామ పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి బాబు , రైతులు, స్థానిక నాయకులు మరియు్రాజూ సిబ్బంది ప్రతినిధులు పాల్గొన్నారు. రైతులు తమ సందేహాలను అడిగి అధికారుల నుండి సమాధానాలు పొందారు.

## 45 వ,డివిజనులో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ సితార సెంటర్ నందు లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధులకు, స్థానికులకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేసి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. స్థానిక నాయకులు సంకాబత్తుల దుర్గారావు ఆధ్వర్యంలో పాదాచారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగినది. జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా పార్టీ ఉద్యమి సభ్యత్వం నమోదు కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిరిపురం జోషికిరణ్, పెద్ది రెడ్ల సతీష్ కుమార్, మర్రి శివకృష్ణ, అలివేలి రమేష్, రెడ్డి మోహన్, కేశిరెడ్డి ప్రసాద్, గంగవరపు అశోక్, వి ప్రసాద్, అడ్డగర్ల రమణ, ఉప్పాడ దుర్గారావు, సలుగు వెంకన్న, బి ప్రవీణ్ కుమార్, శేషగిరిరావు మరియు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పోతిన చిన్నా కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వతంత్ర సమరయోధులు. మాజీ కౌన్సిలర్ మాజీ శాసనసభ్యులు. కార్మిక నాయకులు పేదల పక్షపాతి కీర్తిశేషులు పోతిన చిన్న కాంశ్య విగ్రహావుహోత్సవ కార్యక్రమం పాల్గొన్న పలువురు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. విజయవాడ పార్లమెంటు కార్యదర్శి ప్రముఖ న్యాయవాది. శ్రీ నగరాల దేవస్థానం కోశాధికారి పిల్ల శ్రీనివాసరావు చిన్నా కృషిచేసిన చేవలు గురించి వారు పశ్చిమ నియోజకవర్గం వర్గాల పేద బడుగు బలహీన వర్గాల పేదప్రజలకు చేసిన సేవలను కొనియారున్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయవాడ అధ్యక్షులు. శీరం. నాగమల్లేశ్వరరావు. మాకిన సత్యనారాయణ. పలుకు రమేష్ . తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. చింతాడ రాము . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాంపిల్ల వాసు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు. ఇద్దిపిల్లి పవన్ కుమార్ తదితరులు పోతిన చిన్నా కి నివాళులు అర్పించారు.

## పశ్చిమ లో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు ప్రత్యేక పర్యవేక్షణ








**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గట్టు వెనుక ఎన్ డి ఆర్ ఎఫ్ ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు. ఈ బృందం విజయవాడ పశ్చిమం లో గల లోతట్టు ప్రాంతాలు, కొండా చరియలు విరిగి పడే ప్రాంతాలను గుర్తించి కోఆర్డినేట్స్ తో మాపింగ్ ప్రక్రియ చేపట్టారు.లోతట్టు ప్రాంతాలు గా భవాని ఘాట్ ఏరియా హెచ్ బి కాలనీ కుమ్మరి బజార్, లేబర్ కాలనీ ఏరియాలు కొండా చరియలు విరిగి పడే ప్రాంతాలు గా సొరంగం కొండ ప్రాంతం, రామరాజ్య నగర్, మర్రి చెట్టు సెంటర్, కుమ్మరపాలెం కొండ, కొత్త పేట హిల్, వాగు, చిట్టీ నగర్ కొండ, ఫ్రైజర్ పేట, గొల్లపాలెం గట్టు గుర్తించారు.సదరు ప్రాంతాలు భోగోళిక గుర్తింపు కార్యక్రమం లో పశ్చిమ తహసీల్దార్ రిబ్కా రాణి, ఆర్ ఐ సిరి వెన్నెల ,విఆర్వో లు పాల్గొన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ నుంచి ఇన్స్పెక్టర్ భూపంద్ర కుమార్, రెస్కు టీం వెంకట్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బందరులో చోరీ....వెండి అపహరణ.



**మచిలీపట్నం మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బుట్టాయిపేట లోని అరవ గూడెం మామిడి బత్తుల యుగంధర్ ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దొంగలు రెక్కీ నిర్వహించి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. కొంత మొత్తాన్ని నగదు వెండి విలువైన వస్తువులు చోరీ కాబడినట్లు ఇంటి యజమానులు తెలిపారు. చోరీ కాబడిన వెండి ఆభరణాల విలువ 1,50,000 ఉంటుందని అంచనా వేస్తున్నారు. తాళం వేసి యున్న ఇంటిని దొంగలు పక్కా పథకం ప్రకారం ప్రణాళిక వేసి ఇంటి లో విలువైన వాటిని దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. చోరీ పై బాధితులు మచిలీపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన పోలీసులు క్లూస్ టీం తో విచారణ చేపట్టి ఫింగర్ ప్రింట్ ఆధారాలను సేకరిస్తున్నారు. సీసీ కెమెరాలు ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆయుజింగ్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం విజయవంతం.

**మచిలీపట్నం మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం గాంధీనగర్‌లోని ఉదయపు నడక మిత్ర మండలి భవనంలో ఆయుజింగ్ హెల్త్ కేర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమం ఆయుజింగ్ హెల్త్ అడ్వైజర్ల సదస్సు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులకు ఇంటిగ్రేటెడ్ ట్రీట్మెంట్స్ --- అంటే అలోపతి, ఆయుర్వేద, హోమియోపతి వైద్య విధానాల సమన్వయంతో --- శస్త్రచికిత్స అవసరం లేకుండా మూలకారణాన్ని లక్ష్యంగా చేసుకుని చికిత్స అందించవచ్చని తెలిపారు. ఈ సేవలను ఆయుజింగ్ హాస్పిటల్స్ ద్వారా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వివరించారు. ప్రపంచంలోని ఎక్కడి నుండైనా రోగులు ఆయుజింగ్ డిజిటల్ హాస్పిటల్స్ ద్వారా మూడు వైద్య విధానాలకు చెందిన అనుభవజ్ఞులైన వైద్యుల నుంచి ఆన్‌లైన్ కన్సల్టేషన్



పొందే సౌకర్యం ఉందని కూడా వివరించారు. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన ఎలా ఉండాలో డాక్టర్ చింతా రవీందర్, మాజీ శాస్త్రవేత్త, భారత ప్రభుత్వం -- ఆయుష్ విభాగం, సవివరంగా వివరించారు. అదేవిధంగా ఆయుజింగ్ ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న ఆయుజింగ్ టవర్స్, యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయనున్న ఆయుజింగ్ ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్స్ సూట్ రూమ్స్ వంటి సదుపాయాల గురించి కూడా సంస్థ డైరెక్టర్లు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుజింగ్ హెల్త్ కేర్ విజన్, మిషన్ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఆయుజింగ్ హెల్త్ కేర్ ఛైర్మన్ ౘ మేనేజింగ్ డైరెక్టర్ బి.వి. బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుజింగ్ హెల్త్ కేర్ డైరెక్టర్లు వి.వి. రావు, రామిశెట్టి రామమూర్తి, ఎల్.వి. సత్యనారాయణ, నందం శ్రీనివాసరావు, సత్యమూర్తి, డా .బి హర్షిణి , డా. ఆర్.స్పందన,తదితరులు పాల్గొని సంస్థ యొక్క ప్రాముఖ్యతను ఆరోగ్యంపై అవగాహనను ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, ఆరోగ్య ఆసక్తి గల వ్యక్తులు ఆయుజింగ్ హెల్త్ అడ్వైజర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కెబిఎన్ కాలేజీకి 45 పేటెంట్లు



**విజయవాడ పశ్చిమ, మార్చి 14:(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యా పరిశోధన, నవీన ఆవిష్కరణ రంగంలో తమ కళాశాల అధ్యాపకులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, ఉత్తమ స్థాయిలో పేటెంట్ హక్కులు పొందినట్లు కె.బి.ఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధ్యాపకుల్లో పరిశోధన నైపుణ్యాలు పెంపొందించి, వారిని మరింతగా ప్రోత్సహించేందుకు తమ కళాశాలలో రీసెర్చ్ అండ్ డవలప్మెంట్ విభాగాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. మొత్తం 45 డిజైన్, యుటిలిటీ పేటెంట్లను తమ అధ్యాపకులు పొందారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ రసాయన శాస్త్రం విభాగం నుంచి 11, కంప్యూటర్ సైన్స్ నుంచి 11, గణితం నుంచి 9, వాణిజ్య శాస్త్ర విభాగం నుంచి 3 యుటిలిటీ పేటెంట్లు పొందినట్లు చెప్పారు. కళాశాల మొత్తంగా 8, రసాయన శాస్త్ర విభాగం నుంచి 2, ఎలక్ట్రానిక్స్ విభాగం నుంచి 1 డిజైన్ పేటెంట్లు మంజూరయ్యాయన్నారు. రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్ మాట్లాడుతూ తమ రీసెర్చ్ విభాగం ద్వారా కళాశాలలో ఇంక్యుబేషన్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, ఐ.క్యు.ఎ.సి కో ఆర్డినేటర్ షమీమ్, రీసెర్చ్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సాయికృష్ణ పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ బండ ధరలు తగ్గించాలి....

**మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఉచిత గ్యాస్ అమలు చేయాలి...**
**గ్యాస్ కొరతను అరికట్టాలి..**
**బ్లాక్ మార్కెట్ నివారించాలి...**
**అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం చర్యలు వెంటనే ఆపాలి...**



**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం సర్కిల్ వన్ కార్యాలయం ముందు కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కార్పొరేటర్ బి సత్య బాబు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాల యుద్ధోన్మాదంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రపంచ దేశాల హక్కులు , స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సార్వభౌమాధికారాన్ని హరించి వేసే అమెరికా దురాక్రమణ చర్యలను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. యుద్ధాన్ని వాడుకొని అమెరికా ఆయుధ ఉత్పత్తి కంపెనీలు, ఆయిల్ కంపెనీలతోపాటుగా మనదేశంలోని అంబానీ ఆయిల్ కంపెనీలు, బ్లాక్ మార్కెట్ దోపిడీదారులు లాభాలు గడిస్తున్నారన్నారు .నష్టాలు బాధలు, కష్టాలు అన్ని ప్రజల మీద కార్మికుల మీద మోపుతున్నారన్నారు. అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంచర్యలను విడనాలని డిమాండ్ చేశారు. ఈ యుద్ధాల్ని వాడుకొని కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర రూ. 60, కమర్షియల్ సిలిండర్ రూ. 115 చొప్పున పెంపుదల చేసి దేశ ప్రజలపై యుద్ధ భారాలు వేసిందన్నారు. బ్లాక్ మార్కెట్ కుబెర్ల కబంధ హస్తాల నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయాలనిబి సత్య బాబు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి ఎం సాంబశివరావు,నాయకులు బి మహేశ్వరరావు, బిక్షాలు, వీరమ్మ, లక్ష్మి, అంజమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



**రెడ్డిగూడెం మార్చి 14(వార్తాప్రభ ప్రతినిధి ):**16-3-2026 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల నిర్వహణ సందర్భంగా రెడ్డిగూడెం మండలం లోని పదవ తరగతి విద్యార్థుల మొత్తం సంఖ్య 396 గాను 27 మంది విద్యార్థులు విస్సన్నపేట సెంటర్ల నందు పరీక్షలు రాస్తుండగా ఇందులో 369 మంది విద్యార్థులు రెడ్డిగూడెం మండలంలోని ZPHS రెడ్డిగూడెం నందు 169, మరియు డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులం నందు 200 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, రెండు పరీక్ష సెంటర్ల నందు పరీక్ష పర్యవేక్షణ ప్రధాన అధికారుల సమక్షంలో జరుగుతాయని ఇందుకు అన్ని ఏర్పాట్లు చేసామని, మరియు ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ నందు భద్రపరిచామని మండల విద్యాశాఖ అధికారులు శ్రీ K. శంకర్రావు మరియు పజ్నూరి రమేష్ బాబు తెలియజేశారు.

# 9వ తరగతి విద్యార్థులను 10వ తరగతికి సిద్ధం చేయాలి.

**● వారిపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టాలి ● వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**మచిలీపట్నం మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులను నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం 10వ తరగతికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని తన క్యాంప్ కార్యాలయం నుండి విద్యాధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 9వ తరగతి విద్యార్థులను 2027 పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధతపై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2027 ఎస్ ఎస్ సి బోర్డు పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు 9వ తరగతి నుంచే 10వ తరగతి సిలబస్ పై దృష్టి పెట్టాలని సూచించారు. దీనికోసం ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెబుతూ పలు సూచనలు చేశారు. విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేయకుండా నిర్దిష్ట ప్రణాళికతో పదవ తరగతి పాఠ్యాంశాలను చదువుకుంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకే నిద్రలేవటం, రాత్రికి ముందుగానే నిద్రకు ఉపక్రమించటం ఆ మధ్యలో నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు చదువుకోవడం ద్వారా పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. విద్యార్థులు చదివింది రాయటం, పునఃశ్చరణ చేసుకోవడం ద్వారా సబ్జెక్టు ఎక్కువగా గుర్తు ఉంటుందని చెప్పారు. ఏకాగ్రత కోసం ప్రాణాయామాలు చేయాలని సూచించారు. క్లిష్టమైన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అవసరం మేరకు ట్యూషన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తమ పిల్లలు ప్రతిరోజు నిద్రలేవటం, సమయానికి పడుకోవడం, తల్లిదండ్రులు అలవాటు చేయాలని, సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచే విధంగా చూడాలన్నారు. పిల్లలు చదువుకునేందుకు కుటుంబంలో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని వారి ముందే తల్లిదండ్రులు తగాదాలు, గొడవలు పడుతూ పిల్లల ప్రశాంతతకు భంగం కలిగించవద్దని, పరిస్థితులకు అనుగుణంగా వారిలో మనోధైర్యం నింపాలన్నారు. బాగా



చదువుకునేందుకు పిల్లల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని చెబుతూ వారి పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తల్లిదండ్రులకు సూచించారు. పదవ తరగతి సిలబస్ ను నిర్ణీత సమయంలో పూర్తి చేసుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, తద్వారా పునఃశ్చరణకు సమయం కేటాయించే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళిక చేయాలన్నారు.. తరచుగా స్లిప్ టెస్ట్ లు నిర్వహిస్తూ విద్యార్థుల్లో పరీక్షలపై భయం పోగొట్టే భరోసా, ధైర్యం ,ఆత్మవిశ్వం నింపాలని, ఆయా సబ్జెక్టుల్లో బలహీన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. పై అంశాలపై పూర్తి పర్యవేక్షణ ఉంచడం ద్వారా పదో తరగతి పరీక్షల్లో గొప్ప ఫలితాలు రాబట్టవచ్చని, అద్భుతాలు జరుగుతాయని చెబుతూ, విద్యార్థుల ప్రగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, అవసరం మేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు, డిప్యూటీ డీఈవోలు, ఎంఈఓ లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నదాతకు భరోసాగా కూటమి ప్రభుత్వం...

**● "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ఇంటింటికి ప్రచారం..● అన్నదాత సుఖీభవ క్రింద రైతులకు ఏటా 20, వేలు ఆర్థిక సాయం.. ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ .....**



**అమరావతి మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఏడాదిలో ప్రతి రైతుకు రూ 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ కొనియాడారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు రాష్ట్రంలోని 46.5 లక్షల మంది రైతులకు రూ 2.60 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఎన్నికల మేనిఫెస్టో చెప్పినట్టుగా రైతులకు అండగా తమ ప్రభుత్వం నిలుస్తుందని ఆయన తెలిపారు. కేంద్రం ఇచ్చే రూ 6 వేలు కు తోడుగా రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలు కలిపి మొత్తం రూ 20 వేల రూపాయలు ఈ ఏడాది రైతులకు అందించామని ఆయన తెలిపారు గత వైసిపి ప్రభుత్వం కేవలం రూ 7500 ఇచ్చి చేతులు దులుపుకుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తమ కూటమి ప్రభుత్వం రైతులకు అందజేశామని ఆయన తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి 18 వరకు 23 నుండి 25 తేదీ వరకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం పై "రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, విజయవంతం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపును మేరకు ఇంటింటికి ప్రచారం చేయాలని ఆయన కోరారు. విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలో రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. దాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలోపే రైతులకు డబ్బు చెల్లిస్తున్నామని రైతులకు సబ్సిడీపై డ్రోన్లు యంత్ర పరికరాలు ఇస్తున్నారని ఆయన తెలిపారు

# స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు "సఫాయి మిత్ర సురక్ష శిబిర్"

**స్వయం సహాయక బృందాల మహిళలకు**
**"డిజిటల్ అవగాహనపై ప్రత్యేక శిక్షణ"**







**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాల్లో భాగంగా "నారి నాయకత్వంలో స్వచ్ఛత" కార్యక్రమాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు, స్వయం



సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేకంగా "సఫాయి మిత్ర సురక్ష శిబిర్" మరియు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు మరియు స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ కోసం సఫాయి మిత్ర సురక్ష శిబిరాలను నిర్వహించి వారికి ఆరోగ్య పరీక్షలు చేసి, ఆరోగ్యంతో పౌష్టిక ఆహారంతో ఎలా ఉండాలి వంటి అంశాలపై అవగాహన కల్పించి, వారి అనారోగ్య సమస్యలకు చికిత్స నిమిత్తం మందులను పంపిణీ చేశారు. ఆధునిక సాంకేతికత వినియోగంపై వారికి స్వయం సహాయక బృందాల మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విజువల్ లిటరసీ ద్వారా మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాల్సిన అంశాలను వివరించారు. తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, సైబర్ మోసాల నుండి ఎలా రక్షించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. అలాగే డిజిటల్ లావాదేవీలపై కూడా శిక్షణ ఇచ్చి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఖాతాలో డబ్బులు ఎలా జమ చేయాలి, ఒకరి ఖాతా నుండి మరొకరి ఖాతాకు సురక్షితంగా డబ్బులు ఎలా బదిలీ చేయాలి వంటి అంశాలను ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లు, స్వయం సహాయక బృందాల మహిళలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## చేజర్లలో 10 పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

**మూడు సెంటర్లలో పది పరీక్షలు నిర్వహణ..**
**మొత్తం 406 మంది విద్యార్థులు**

**చేజర్ల మార్చి 14 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలో 16 నుండి జరగబోయే పదో తరగతి వార్షిక పరీక్షలకు మండలంలోని వివిధ పరీక్షా కేంద్రాలలో మొత్తం 406 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాల వారీగా విద్యార్థుల సంఖ్య క్రింది విధంగా ఉంది. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చేజర్ల కేంద్రం ఎ నందు 165 మంది విద్యార్థులు సెంటర్ బి లో 136 మంది విద్యార్థులు విజ్ఞాన్ జూనియర్ కాలేజీ సెంటర్ నందు 105 మంది విద్యార్థులు మొత్తంగా ఈ మూడు పరీక్షా కేంద్రాలలో 406 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. జడ్పీఉన్నత పాఠశాల చేజర్ల టికెపాడు తూర్పుపల్లి మాముడూరు నాగులవెల్లటూరు ఆదూరుపల్లి దాచూరు లుంబిని విద్యాలయం మానస త్రికోటేశ్వర విద్యాలయాలకు చెందిన 406 మంది విద్యార్థులు పరీక్షలు సజావుగా రాసేందుకు సంబంధిత అధికారులు అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు విద్యార్థుల సౌకర్యాలు భద్రతా ఏర్పాట్లు వంటి అన్ని ఏర్పాట్లు కల్పించబడ్డాయి. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షా నియమాలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని చేజర్ల మండల విద్యాశాఖ అధికారులు సూచించారు.

## మామూడూరు ఎస్టీ కాలనీలో రామాలయం శంకుస్థాపన



**చేజర్ల మార్చి 14 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ మరియు ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆశీస్సులతో మరియు ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో శనివారం చేజర్ల మండలం మాముడూరు గ్రామంలో 20 లక్షలతో ఎస్టీ కాలనీ నందు కోదండ రామస్వామి ఆలయ నిర్మాణం శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లూరి పెంచల నాయుడు తాళ్లూరి లలితమ్మ మరియు గ్రామ పెద్దలు మరియు ప్రజలు సంతోషంతో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు గోల్డ్ ప్రిన్స్ జ్యూయల్ ఇండస్ట్రీ చేయూత



**మచిలీపట్నం మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మండలంలో శనివారం గొల్లగూడెం గ్రామములో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదములో సర్వము కోల్పోయిన దేవనబోయిన అంజమ్మ కుటుంబానికి గోల్డ్ ప్రిన్స్ జ్యూయల్ ఇండస్ట్రీ ఇండియా ప్రైవేట్ లి. తరుపున నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి, దుస్తులు బాధితురాలి ఇంటి వద్ద గోల్డ్ ప్రిన్స్ కంపెనీ ప్రతినిదులు చలమలశెట్టి పాండురంగారావు, మెట్ల బాలకృష్ణ కలిసి అందించారు. ఈ సందర్భంగా అగ్ని బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. స్థానికులు గోల్డ్ ప్రిన్స్ సమాజనికి చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ, వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతరులు కూడా బాధితులను సత్వరం ఆదుకోవాలని కోరారు.

## విద్యాధరపురం హిందూ స్మశాన వాటిక ను అభివృద్ధి చేయాలి !



**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్మశాన వాటికలో మృతదేహాలను దహనం చేసే గ్రిల్స్ కింది భాగం పాడైపోటం తో తరచూ ఇబ్బందులు వస్తున్నాయి, గ్రిల్స్ బాగు చేయాలి. అలాగే ఆఖరి మజిలీ లేకపోవటంతో మృతదేహాలను నేలపై పెట్టవలసి వస్తుంది అందువలన ఆఖరి మజిలీ నిర్మాణం చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. పిండాలను పెట్టేందుకు దిమ్మలు నిర్మాణం చేపట్టాలనిచుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోవటం పాములు యదేచ్ఛగా తిరుగుతున్నాయి, ఖననం చేయడానికి వచ్చిన వారు పాములను చూసి భయభ్రాంతులను చెందుతున్నారు, కావున గ్రీనరీ అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది, నగరపాలక సంస్థ కమిషనర్, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం 38వ డివిజన్ పర్యటనలో భాగంగా స్మశాన వాటికను దర్శించడం జరిగింది. నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గంబ, డివిజన్ కార్యదర్శి కంచర్ల నాగేశ్వరావు, డివిజన్ నాయకులు కోట రాంబాబు, శంషాద్దీన్, నడకుదీటి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## పన్నుల బకాయిల వసూళ్లపై విజయవాడ నగరపాలక సంస్థ కఠిన చర్యలు

**ఖాళీ స్థలం పన్ను మొండి బకాయిలుగా ఉన్న ఆస్తులకు జెసిబి మెషిన్ సహాయంతో రోడ్డు కనెక్టివిటీని తొలగించిన రివన్యూ అధికారులు**

**మహేష్ బాబు రూ 1కోటి 23 లక్షల52 వేల748 పన్నులు బకాయి**

**మహేష్ బాబు అపార్ట్మెంట్ ని సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు**



**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పన్నుల బకాయిల వసూళ్లపై విజయవాడ నగరపాలక సంస్థ కఠిన చర్యలు చేపట్టారని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం సర్కిల్--1 పరిధిలోని వన్ టౌన్, భవానిపురం ప్రాంతాలలో ఖాళీ స్థల పన్ను బకాయిలు ఉన్న ఆస్తులపై డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన తమ సిబ్బంది తో చర్యలు చేపట్టారని అన్నారు. ఖాళీ స్థలం పన్ను చెల్లించకుండా మొండి బకాయిలుగా ఉన్న ఆస్తులకు జెసిబి మెషిన్ సహాయంతో రోడ్డు కనెక్టివిటీని తొలగించారు. చుండూరు శ్రీనివాసరావు మరియు మదాల శివ మాణిక్యాలరావు కలిపి ఉన్న రూ. 62,79,605/- బకాయిలను చెక్కుల రూపంలో నగరపాలక సంస్థకు చెల్లించారు. మహేష్ బాబు అపార్ట్మెంట్‌కు రూ. 1,23,52,748/- పన్ను బకాయి ఉండటంతో సంబంధిత అపార్ట్మెంట్‌ను అధికారులు సీజ్ చేశారని అన్నారు. 2025--2026 ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రెవెన్యూ వసూళ్లను 100 % పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో పన్నుల వసూళ్ల డ్రైవ్‌ను మరింత ఉధృతం చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఖాళీ స్థలం పన్ను మరియు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని యజమానులపై మునిసిపల్ కార్పొరేషన్ చట్టం--1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని, అందులో భాగంగా నీటి కుళాయిలు మరియు డ్రైనేజి కనెక్షన్లను తొలగించి, అవసరమైతే ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పన్ను బకాయిదారులందరూ వెంటనే తమ బకాయిలను నగరపాలక సంస్థకు చెందిన క్యాష్ కౌంటర్లలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించవలసిందిగా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యార్థం క్యాష్ కౌంటర్లు అన్నియును మార్చి 31, 2026 వరకు సెలవు దినాల్లో కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## విజయవాడ నగర అభివృద్ధికి పోతిన చిన్నా కృషిఆదర్శప్రాయం

**పోతిన చిన్నా విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**ఆంధ్ర ప్రదేశ్ నగరాలు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోతిన చిన్నా కాంస్య విగ్రహావిష్కరణ**



**విజయవాడ పశ్చిమమార్చి 14: (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర అభివృద్ధికి మాజీ శాసనసభ్యులు పోతిన చిన్నా కృషి ఆదర్శప్రాయమని విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి కొనియాడారు. శనివారం విజయవాడ వన్ టౌన్ రాజా హై స్కూల్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ నగరాలు సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పోతిన చిన్నా కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోతిన చిన్నా కాంస్య విగ్రహాన్ని సుజనా చౌదరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సుజనా చౌదరి మాట్లాడుతూ విజయవాడ నగరాభివృద్ధికి స్వర్గీయ పోతిన చిన్న అందజేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని, తర్వాత ఎమ్మెల్యేగా ఎవరు గెలిచినా వారంతా రాజకీయాలకు అతీతంగా నగరాభివృద్ధికి పాటుపడాలనే లక్ష్యంతోనే తాను పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి తన ధ్యేయమని సుజనా చౌదరి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నగరాలు సంఘం స్వర్ణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే సుజనా చౌదరి కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులకు టవళ్ళు, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ నగరాలు సంఘం చేస్తున్న సామాజిక సేవలను ఎమ్మెల్యే సుజనా చౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నగరాల సామాజిక వర్గానికి మార్గదర్శకులుగా మరుపిళ్ళ చిట్టి, తమ్మిన పోతురాజు, పోతిన చిన్నా నిలిచారని, వారి స్ఫూర్తితోనే తాము అభివృద్ధి చెందుతున్నామని వివరించారు. జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ను పోతిన చిన్నా ఎంతగానో అభివృద్ధి చేశారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో పలు విద్యాసంస్థల ఏర్పాటుకు కృషి చేశారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ నగరాలు సంఘం అధ్యక్షులు బాయన బాబుజీ (బాబ్జి) మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ పోతిన చిన్న కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్మిక సంఘం నాయకునిగా కార్మికుల హక్కుల కోసం ఆయన నిరంతరం పాటుపడ్డారని అన్నారు. నగరాల సామాజిక వర్గం కలిసికట్టుగా ఎదగాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నగరాలు సంఘం పూర్వ అధ్యక్షులు బాయన వెంకట్రావు మాట్లాడుతూ నగరాలు సామాజిక వర్గం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందని, మొదటిగా ఓబీసీలుగా తర్వాత బీసీలుగా గుర్తింపు పొందేందుకు అనేక ప్రయత్నాలు చేసి సాధించుకోవడం జరిగిందని వివరించారు.

## అమ్మ నోట ప్రబోధ గీతి



కర్మ కాటు వేస్తుంది
ధర్మం కాపాడుతుంది
ఈ సత్యం గ్రహిస్తే
బ్రతుకు బాగుపడుతుంది
జీవిస్తే నీతిగా
కాంతులీను జ్యోతిగా
భవిష్యత్తు ఉంటుంది
ఖచ్చితంగా గొప్పగా
పదిమందికి సాయంగా
జీవితాన న్యాయంగా
ఉంటేనే గొప్పదనము
చూపిస్తే మంచితనము
మేలు చేయని జీవితము
కీడు చేయు వ్యక్తిత్వము
ఎప్పటికైనా ముప్పే
కల్గియున్న శత్రుత్వము

-గద్వాల సోమన్న,
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు, సెల్ :9966414580

# కూటమి ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు పెద్దపీట

**విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని)**





**విజయవాడ పశ్చిమ మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) అన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లోని కుమ్మరిపాలెం సెంటర్ లో ప్రజా దర్బార్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్నలు పాల్గొని ప్రజల నుంచి సమస్యలతో కూడిన వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ....ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అధికారులతో కలిపి ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు ప్రభుత్వం తెలుసుకుంటుందన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు చేపడుతున్నామ న్నారు. అర్హులందరికీ పింఛన్లు అందాలి, ఇళ్ల స్థలాలు అందాలి , ప్రభుత్వ పథకాలు అందాలి ఇదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలుచేసి చూపించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మాట్లాడుతూ.... పశ్చిమ నియోజకవర్గం లో ఎంపీ కేశినేని చిన్ని ఆదేశాలతో క్రమం తప్పకుండా ప్రజా దర్బారు జరుగుతోందన్నారు. ప్రస్తుతం కుమ్మరిపాలెం సెంటర్లో 12వ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు తెలిపిన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేలా కేశినేని చిన్ని చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో...పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొట్టేటి హనుమంతరావు, సీనియర్ నాయకులు కామా దేవరాజు మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్ల, ఏపీ నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ , క్లస్టర్ ఇంచార్జి భవానీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి ఈశ్వర్, కొల్లి శారద, పితాని పద్మ,తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పితాని పద్మ, జిల్లా నాయకులు స్రవంతి , చింతపల్లి సత్యనారాయణ, షేక్ బాషా, షేక్ రంజాని, కంభంపాటి దుర్గారావు, ఎం మోహన్ , ఏ అనంతలక్ష్మి, ప్రియా, మంటి లక్ష్మి , బండారు దుర్గారావు, సుధాకర్, నియోజకవర్గ నాయకులు గంగాధర్ రెడ్డి, ఈగల్ సాంబ, కొంచెం దుర్గారావు, బుధవారం గుడి చైర్మన్ పిల్ల సుదర్శన్, చెల్లం రాజు ట్రస్ట్ చైర్మన్ ముదిగొండ శివ, అమరాం గోపాలకృష్ణ, మల్లేశ్వరి, జగన్మోహన్రావు , ఐటిఐ నాయకులు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడులో త్రిముఖ పోరు

**అధికారమే లక్ష్యంగా టీవీకే అధ్యక్షుడు విజయ్**

**రంగంలోకి దివంగత సీఎం జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ**

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. తమిళనాడులో అధికారం దక్కేదెవరికి. ఇప్పుడు ప్రధాని మోదీ సహా బీజేపీ అధినాయకత్వం తమిళనాడు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. వరుస పర్యటనలు... కొత్త వరాలు.. ప్రారంభోత్సవాలతో ఈ సారి తమిళనాడులో బలం చూపించేందుకు సిద్ధమైంది. అటు సినీ హీరో టీవీకే విజయ్ పాత్ర కీలకంగా మారుతోంది. దీంతో.. త్రిముఖ పోరు వేళ తమిళనాడులో ఎన్నికల ఫలితాల పైన కేకే సర్వే సంస్థ సంచలన అంచనాలను వెల్లడించింది. ఎన్నికల్లో అధికారాన్ని కాపాడుకునేందుకు డీఎంకే పార్టీ ప్రయత్నిస్తోంది. తొలిసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు విజయ్ అధ్యక్షతన టీవీకే పార్టీ శాయశక్తులా కృషి చేస్తోంది. మరోవైపు అన్నాడీఎంకే- ఎన్డీయే కూటమి.. ఈ సారి అధికారం తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాట ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఎవరు గెలిచినా చరిత్ర సృష్టించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అధికారంలో ఉన్న డీఎంకే తిరిగి పీఠం నిలబెట్టుకొనేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. అన్నా డీఎంకేతో జత కట్టిన బీజేపీ ఎన్నికల్లో కొత్త వ్యూహాల అమలు చేస్తోంది. సినీ హీరో టీవీకే విజయ్ పాత్ర కీలకంగా మారుతోంది. ఇదే టైం లో ఎన్నికల ఫలితాల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రముఖ సర్వే సంస్థ పారావీల్ కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్ తమ అంచనాలను వెల్లడించింది. మళ్లీ డీఎంకే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అంచనా వేసింది. రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్‌ల వారీగా అభిప్రా యాలను సేకరించిన ఈ సంస్థ ఒక అంచనాకు వచ్చింది. ఈ సర్వే వివరాలను ఆ సంస్థ సీఈఓ కిరణ్ కొండేటి వెల్లడించారు. డీఎంకేకు 41.5 శాతం, అన్నాడీఎంకేకు 36.2 శాతం, టీవీకేకు 13.6 శాతం, నామ్ తమిళర్ కట్చికి 7.9 శాతం మంది మద్దతు తెలిపారని వివరించారు. కేకే పారావీల్ అనే వెబ్‌సైట్ ప్రారంభించి ఎగ్జిట్ పోల్స్ 2026 పేరుతో పారదర్శకంగా సర్వే జరిపామని వెల్లడించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. అధికారంలో ఉన్న డీఎంకే తిరిగి పీఠం నిలబెట్టుకొనేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. అన్నా డీఎంకేతో జత కట్టిన బీజేపీ ఎన్నికల్లో కొత్త వ్యూహాల అమలు చేస్తోంది. సినీ హీరో టీవీకే విజయ్ పాత్ర కీలకంగా మారుతోంది. ఇదే టైం లో ఎన్నికల ఫలితాల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రముఖ సర్వే సంస్థ పారావీల్ కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్ తమ అంచనాలను వెల్లడించింది. మళ్లీ డీఎంకే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అంచనా వేసింది. రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్‌ల వారీగా అభిప్రా యాలను సేకరించిన ఈ సంస్థ ఒక అంచనాకు వచ్చింది. ఈ సర్వే వివరాలను ఆ సంస్థ సీఈఓ కిరణ్ కొండేటి వెల్లడించారు. డీఎంకేకు 41.5 శాతం, అన్నాడీఎంకేకు 36.2 శాతం, టీవీకేకు 13.6 శాతం, నామ్ తమిళర్ కట్చికి 7.9 శాతం మంది మద్దతు తెలిపారని వివరించారు. కేకే పారావీల్ అనే వెబ్‌సైట్ ప్రారంభించి ఎగ్జిట్ పోల్స్ 2026 పేరుతో పారదర్శకంగా సర్వే జరిపామని వెల్లడించారు.అధికారమే లక్ష్యంగా దళపతి విజయ్ : తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేళ టీవీకే అధ్యక్షుడు, దళపతి విజయ్ అధికారమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. తాజాగా ఓటర్లపై హామీల వర్షం కురిపించారు. మహిళల అభివృద్ధి, ఆర్థిక ప్రగతి లక్ష్యంగా హామీలు ప్రకటించారు విజయ్. ఈ మేరకు అన్ని రకాల ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పాఠశాల చిన్నారులకు ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం, అలాగే మహిళల రక్షణ కోసం ప్రత్యేక పోలీసు విభాగం వంటివి విజయ్ ప్రకటించిన హామీల్లో ఉన్నాయి. విజయ్ హామీల నేపథ్యంలో తమిళనాడులో ఎన్నికలు రసవత్తవంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో కోలీవుడ్ స్టార్ హీరో, విజయ్ దళపతి టీవీకే పార్టీ పెట్టిన విషయం తెలిసిందే. తొలిసారిగా ఆయన పార్టీ ఎన్నికల బరిలో దిగుతోంది. దాంతో తాజాగా నిర్వహించిన సమావేశంలో విజయ్ హామీల వర్షం కురిపించారు. టీవీకే పార్టీకి ఓటేస్తే అంటూ వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ప్రతి నెలా రూ. 2,500 అందజేయనున్నట్లు ప్రకటించారు. అలాగే యువతులకు పెళ్లి గిఫ్ట్ కింద బంగారం, చీరను అందించనున్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన అన్ని కుటుంబాలకు 6 సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తమిళనాడులోని మామల్లాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో విజయ్ ఈ కీలక హామీలను ప్రకటించారు. అర్హులైన కుటుంబాలకు ప్రతి ఏటా ఆరు సిలిండర్లను అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి అన్నపూర్ణి సూపర్ సిక్స్ స్కీమ్ అని పెట్టినట్లు స్పష్టం చేశారు. అలాగే పాఠశాలల్లో డ్రాప్ అవుట్ లను తగ్గించేందుకు చిన్నారులను బడికి పంపే ప్రతి తల్లి లేదా సంరక్షకురాలికి సంవత్సరానికి రూ. 15 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. దీనికి కామరాజార్ కల్వి ఉరుత్తి తిత్తమ్ అనే పేరును ఖరారు చేశారు.ఎన్నికల కోసం హామీల వర్షం : చిత పథకాలకు కేరాఫ్ అడ్రస్ అయిన తమిళనాడులో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు హామీల వర్షం కురిపిస్తున్నాయి. ఇటీవలే తన పార్టీ ఎన్నికల మేనిఫేస్టోలోని కొన్ని హామీలను తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, నటుడు విజయ్ ప్రకటించిన విషయం తెలిసిందే. పేద కుటుంబాల పిల్లలకు ఉచిత ఉన్నత విద్య, రైతులకు రుణ మాఫీ వంటివి ప్రకటించారు. తాజాగా, మహిళలే లక్ష్యంగా ఆయన కీలక హామీలు ప్రకటించారు. తాము అధికారంలోకి వస్తే అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లోనూ మహిళలకు ఉచితం ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబంలోని మహిళా పెద్దకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, ఒక్కో కుటుంబానికి ఏడాది ఆరు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నట్టు తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విజయ్.. ఈ సందర్భంగా హామీలు ప్రకటించడం గమనార్హం. తమ పార్టీ అధికారం చేపడితే పెళ్లి చేసుకునే ' అన్న విజయ్ సాయం' పేరుతో మహిళలకు 8 గ్రాముల బంగారం, పట్టుచీర అందజేస్తామని వెల్లడించారు. మహిళల భద్రత కోసం పలు కార్యక్రమాలను చేపట్టనున్నట్టు తెలిపారు. చిన్నారులు, వృద్ధులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని, వారి సంక్షేమం, భద్రత కోసం తన పర్యవేక్షణలో ప్రత్యేకంగా ప్రభుత్వ విభాగం ఏర్పాటుచేయనున్నట్టు పేర్కొన్నారు. మహిళలపై నేరాలను అరికట్టడానికి.. వారి భద్రత కోసం 'రాణి వేలు నాచాయర్ ఫోర్సెస్' పేరుతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేస్తామని, తమిళనాడు వ్యాప్తంగా రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో బాడీ కెమెరాలతో కూడిన 500 టీమ్‌లను నియమిస్తామని అన్నారు. 'మహిళ రక్షణ కోసం ప్రజా రవాణా వ్యవస్థ, షేర్ ఆటోల్లో స్మార్ట్ పానిక్ బటన్లు ఏర్పాటుచేసి.. 24 గంటలూ పనిచేసేలా సెంట్రలైజ్డ్ కమాండ్ కేంద్రాలకు అనుసంధానిస్తాం.. ఏదైనా ముప్పు ఏర్పడితే ఈ బటన్ నొక్కిన ఐదు నిమిషాల్లో అధికారులు స్పందిస్తారు..' అని తెలిపారు. తమిళనాడులో ఏ ఒక్క పబ్లిక్ ప్లేస్ కూడా లైటింగ్, సీసీటీవీ నిఘా లేకుండా ఉండకుండా చూసేలా 'జీరో డార్క్ స్పాట్స్'ఇనీషియేటివ్ తీసుకొస్తామని విజయ్ హామీ ఇచ్చారు.ప్రస్తుతం తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తోన్న ఉచిత బస్సు ప్రయాణంపై విజయ్ విమర్శలు గుప్పించారు. కొన్ని బస్సులకు మాత్రమే పరిమితం చేశారని, వాటి కోసం మహిళలు గంటల తరబడి వేచిచూడాల్సి వస్తుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే అన్ని ప్రభుత్వ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం అందజేస్తామని టీవీకే చీఫ్ హామీ ఇచ్చారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకూ తల్లులకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు.

**శశికళ కొత్త రాజకీయ పార్టీ** : తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ, ఏఐఏడీఎంకే మాజీ నాయకురాలు , దివంగత సీఎం జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ తన కొత్త రాజకీయ పార్టీ పేరును అధికారికంగా ప్రకటించారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఈ పార్టీకి ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కజగం అని నామకరణం చేశారు. ఈ సందర్భంగా పార్టీ గుర్తుగా కొబ్బరి తోట ను ఆమె ఆవిష్కరించారు. ఎంజీఆర్, జయలలిత ఆశయాల బాటలో పేదలు, సామాన్యుల కోసం ఈ పార్టీ పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. పార్టీ పేరును ప్రకటిస్తూ శశికళ భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఏఐఏడీఎంకే వ్యవస్థాపకుడు ఎంజీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ, డీఎంకేకు వ్యతిరేకంగా, పేదల అభ్యున్నతి కోసం ఆయన ఈ ఉద్యమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఒక్క చెట్టు తోట కాదని, కార్యకర్తలు ప్రజలందరూ కలిసి ఒకే కుటుంబంలా ఉంటేనే అది తోట అవుతుంది అని తన పార్టీ గుర్తు అయిన కొబ్బరి తోట విశిష్టతను వివరించారు. ఈ పార్టీ జెండాపై నలుపు, తెలుపు, ఎరుపు రంగులతో పాటు అన్నాదురై, ఎంజీఆర్ , జయలలిత చిత్రాలను పొందుపరిచారు. గత తొమ్మిదేళ్లుగా తాను మౌనంగా ఉన్నానని, ఇకపై కూడా మౌనంగా ఉంటే అది తమిళనాడు ప్రజలకు , కార్యకర్తలకు చేసే ద్రోహమవుతుందని శశికళ వ్యాఖ్యానించారు. తమిళనాడులో సరికొత్త ద్రావిడ శకాన్ని ప్రారంభిస్తామని, శత్రువులను , ద్రోహులను వేళ్లతో సహా పెకిలించి వేస్తామని ఆమె పరోక్షంగా ఎడప్పాడి పళనిస్వామి వర్గాన్ని హెచ్చరించారు. జయలలిత 78వ జయంతి సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆమె, ఇప్పుడు పార్టీ పేరును ప్రకటించి రాజకీయాల్లో తన తదుపరి కార్యాచరణను స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తన పార్టీ అభ్యర్థులను రంగంలోకి దించుతామని, తమిళనాడు, పుదుచ్చేరి ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని శశికళ పేర్కొన్నారు. అవినీతి ఆరోపణల కేసులో జైలు శిక్ష అనుభవించి వచ్చిన తర్వాత, పార్టీ నుండి బహిష్కరణకు గురైన ఆమె.. ఇప్పుడు స్వంత పార్టీతో రంగంలోకి దిగడం తమిళనాడు రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఏఐఏడీఎంకే ఓటు బ్యాం కుపై శశికళ కొత్త పార్టీ ప్రభావం ఎలా ఉంటుం దనేది ఇప్పుడు చర్చనీ యాంశంగా మారింది. అయితే శశికళకు చట్టప రంగా పోటీ చేసే అర్హత లేదు. మరో రెండేళ్ల తర్వాత మాత్రమే ఆమె ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంటుంది.



**- ఇస్కా రాజేష్ బాబు ,**
**సీనియర్ జర్నలిస్ట్ ,**
**93973 99298**

## పోలీసుల అదుపులో బంగారు దొంగతన నిందితుడు...



**మియాపూర్,మార్చి 14 (వార్తాప్రభ):** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఇంటి యజమానులు బయటకు వెళ్లిన సమయంలో దొంగతనానికి పాల్పడిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 14, 2026న మధ్యాహ్నం సమయంలో మియాపూర్‌లోని ఓ ఇంటిలో చోరీ జరిగినట్లు ఫిర్యాదు అందింది. ఇంట్లో ఉన్న సుమారు 60 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు రూ.4 వేల నగదును నిందితుడు అపహరించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకుని అతని వద్ద నుండి చోరీకి గురైన బంగారు ఆభరణాలు,నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తిని బాధితులకు అప్పగించే ప్రక్రియ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.


## ముస్లిం సోదరి, సోదరీమణులకు "ఈద్ ఖా తోఫా" బట్టల పంపిణీ



**కొండాపూర్,మార్చి 14 (వార్తాప్రభ):**రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీలోని అల్ జమల్ అల్ హరిరీ మసీద్ వద్ద ఈద్ కా తోఫా బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ ఈ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదర,సోదరిమణులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వహీద్ ఖాన్, సలీం, మజారుద్దీన్, ఫెరోజ్, సమీర్, అబ్బాస్, మతీన్, అసఫర్, యాకుబ్, నవీద్, మునీర్ ఖాన్, ఇక్బాల్, జాఫర్ అలీ, సలీం భాయ్, అజ్మాత్, మొహ్మద్ వసీం తదితరులు పాల్గొన్నారు

## అమరావతి నిర్మాణానికి భాగస్వాములము అవుదాం

**సహకరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైష్ణవి.**



**ముదినేపల్లి, మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికార సిబ్బంది అమరావతి లో రాజధాని నిర్మాణానికి ప్రజలు ఒక్కొక్కరుగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.,న్యాయ వృత్తి లో పనిచేస్తున్న ప్రభుత్వ సీనియర్ న్యాయవాది,అదనపు ప్రభుత్వ న్యాయవాది రెడ్డి బంగారయ్య,పోస్టల్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న జిజ్జువరపు రాము,గురజ శివాలయం పురోహితులు ఐలూరి తారక రామ కృష్ణ,సుసర్ల శ్రీనివాస్ శర్మ,ముదినేపల్లి లోని శ్రీ భక్తాంజనేయ దేవస్థానం పురోహితులు బృందావనం పద్మాకరరావు,గురజ గ్రామ మహ్మదీయ మాత భోదకులు అబ్దుల్ వహాబ్ తదితరులు తమ వంతుగా చంద్రన్న రాజధాని నిర్మాణానికి తమ,తమ వంతుగా ఒక్క రోజు జీతాన్ని సీ.అర్.డీ.ఏ. బ్యాంకు ఖాతాకి క్యూ.అర్.కోడ్ ద్వారా నేడు జమ చేశారు. అనంతరం న్యాయ వాది రెడ్డి బంగారయ్య మాట్లాడుతూ అమరావతి నిర్మాణ అభివృద్ధి కి చంద్రన్న చేస్తున్న కృషికి బాసటగా తెలుగింటి ఆడపడచు గా 2 వసారి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ గా నిర్మించిన చంద్రన్న నిర్ణయం పై తన వంతుగా రాజధాని నిర్మాణానికి ఎనలేని సేవ చేస్తున్న అంబుల వైష్ణవి ఆమె తండ్రి మనోజ్ లు అమరావతి నిర్మాణం లో భాగస్వామ్యులవుతున్న ప్రతివొక్కరికి కాళ్ళు కడిగి,దుస్సాలువాలతో సత్కరించి,పాదాపూజ చేస్తూ ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని,ప్రపంచ దేశాలలోనే అమరావతి అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ,ఎన్.డీ.ఎ.కూటమి ద్వారా చంద్రన్నకే సాధ్యమన్నారు.

## జనం కోసం పుట్టిన జనసేన

**కొండపల్లిలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం**



**ఇబ్రహీంపట్నం, మార్చి 14 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణం బ్యాంకు సెంటర్ లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ) హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కల గాంధీ మాట్లాడుతూ నాడు పవన్ కళ్యాణ్ ప్రజల కోసం జనసేన పార్టీని ఏర్పాటు చేశారని, నాటినుండి ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ జనసేన అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వంలో ఉండి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న పార్టీ జనసేన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెరుకుమల్లి రాధిక, కో - ఆప్షన్ సభ్యుడు యర్రంశెట్టి నాని, ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీ కుమారి, నాయకులు అశోక్, శివ, హరీష్ సాయి, రమ, అనిత, రమేష్, రేవంత్, గోపి, హేమంత్, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# విజయవాడలో తొలి టెక్- ఎనేబుల్డ్ విద్యాపీఠ్ సెంటర్ ఏర్పాటు

● ఆంధ్రప్రదేశ్‌లో ఫిజిక్స్ వాలా తన ఆఫ్‌లైన్ ఉనికిని ప్రారంభించింది.



**విజయవాడ,మార్చి 14 (వార్తాప్రభ) :** విద్యా సంస్థ ఫిజిక్స్ వాలా విజయవాడ ఎంజీ రోడ్డు బెంజి సర్కిల్ వద్ద ఉన్న నూరాని ప్లాజా లో తన మొట్టమొదటి టెక్-ఎనేబుల్డ్ ఫిజిక్స్ వాలా విద్యాపీఠ్ సెంటర్‌ను ప్రారంభించడంతో ఆంధ్రప్రదేశ్‌లో తన ఉనికిని విస్తరించింది. తన తొలి టెక్-ఎనేబుల్డ్ ఫిజిక్స్‌వాలా విద్యాపీఠ్ సెంటర్‌ను ప్రారంభించి ఆంధ్రప్రదేశ్‌లో తన భౌతిక ఉనికిని విస్తరించింది. ఎస్.వి.పి అమిత్ సింగ్ రాథోడ్ ప్రారంభించిన ఈ కేంద్రంలో పలు టెక్-ఎనేబుల్డ్ తరగతి గదులు ఉండగా, ఇవి అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఫిజిక్స్‌వాలా విద్యాపీఠ్ కేంద్రాలు టెక్-ఎనేబుల్డ్ ఆఫ్‌లైన్ కేంద్రాలలో విద్యార్థులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించే వ్యక్తిగత తరగతులకు హాజరవుతారు. ఈ కేంద్రాలు జె ఈ ఈ, నిట్, ఫౌండేషన్ కోసం సమగ్రమైన పాఠ్యాంశాలను, ఒలింపియాడ్‌లు వంటి విద్యా పరీక్షలపై దృష్టి సారిస్తాయి. రికార్డ్ చేసిన పాఠాలు, ఎన్ సి ఈ ఆర్ టి మెటీరియల్‌లతో సహాయం, ఆఫ్‌లైన్ సందేహ పరిష్కారం, రోజువారీ అభ్యాస సమస్యలు, ప్రత్యేక మాడ్యూల్స్, కార్యాచరణ-ఆధారిత అభ్యాసం, మునుపటి సంవత్సరం ప్రశ్నలు, సౌకర్యాలను అందిస్తాయి. ఈ కేంద్రాలలో స్టూడెంట్ సక్సెస్ టీమ్ కోసం ఒక ప్రత్యేక డెస్క్, విద్యార్థుల పురోగతిపై నవీకరణల కోసం పేరెంట్-టీచర్ డాష్‌బోర్డ్ వ్యవస్థ కూడా అందుబాటులో ఉంటుంది. విద్యాపీఠ్ ఆఫ్‌లైన్, ఫిజిక్స్ వాలా సీఈఓ అంకిత్ గుప్తా మాట్లాడుతూ, "ఫిజిక్స్‌వాలా లో విద్యార్థుల అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడానికి మార్గాలను కనుగొనేందుకు మేము ప్రయత్నిస్తుంటాము. నాణ్యమైన విద్య కోసం విద్యార్థులు ఇతర నగరాలకు ప్రయాణించాల్సిన అవసరం లేదని మేము విశ్వసిస్తున్నాము. ఎందుకంటే ఇది వారికి భావోద్వేగంగా, ఆర్థికంగా ఒత్తిడిని కలిగిస్తుంది. విజయవాడలో మా మొదటి ఫిజిక్స్‌వాలా విద్యాపీఠ్ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా, సాంకేతికతతో కూడిన నాణ్యమైన విద్యను వారి ఇళ్లకు దగ్గరగా తీసుకురావాలని, దేశవ్యాప్తంగా మరిన్ని విద్యా కేంద్రాలను సృష్టించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని వివరించారు.ప్రస్తుతం, ఫిజిక్స్ వాలా దేశవ్యాప్తంగా 215 విద్యాపీఠ్, పాఠశాల ట్యూషన్ కేంద్రాలను కలిగి ఉంది.

# విద్యా విప్లవంలో చారిత్రాత్మక ముందడుగు

● నియోజకవర్గ చరిత్రలో నేడు మరో సువర్ణాధ్యాయం రచించబడింది ● ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,మార్చి 14 (వార్తాప్రభ) :** సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ నందిగామ కేంద్రీయ విద్యాలయానికి కేంద్ర విద్యాలయ సంఘటన్ (ఖవూ) నుండి తరగతుల ప్రారంభోత్సవానికి అధికారిక ఉత్తర్వులు అందాయని ప్రభుత్వ స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు శనివారం స్థానిక శాసనసభ్యులు కార్యాలయంలో జరిగిన విలేకరులు సమావేశంలో కూటమి నాయకులతో కలిసి సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాబోయే 2026-27 విద్యా సంవత్సరం నుండే ఈ విద్యాలయం అందుబాటు లోకి రానుందన్నారు. నందిగామ విద్యారంగ చరిత్రలో ఒక మైలురాయిగా అని అభివర్ణించారు.అక్షర సేద్యం మొదలైంది -- విద్యార్థుల కల సాకారమైంది.శాశ్వత భవన నిర్మాణం పూర్తయ్యే వరకు విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా కాకూడదనే దూరదృష్టితో, తాత్కాలిక భవనంలో 1 నుండి 5వ తరగతి వరకు తరగతులు ప్రారంభించడానికి అనుమతి సాధించడం జరిగింది.ఒకవైపు తరగతులు ప్రారంభమవుతుండగా, మరోవైపు రాఘవాపురంలోని 5 ఎకరాల సువిశాల స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణం శరవేగంగా కొనసాగుతోందనీ ఆమె తెలిపారు.నందిగామ కేంద్రీయ విద్యాలయం దేశంలోని అగ్రశ్రేణి విద్యాసంస్థలకు దీటుగా రూపుదిద్దుకోనుందని సౌమ్య ధీమా వ్యక్తం చేశారు.

**విద్యా సౌకర్యాలు:** 32 డిజిటల్ తరగతి గదులు .3 అత్యాధునిక ప్రయోగశాలలు -- భౌతిక, రసాయన, జీవశాస్త్రం 2 కంప్యూటర్ ల్యాబ్లు -- డిజిటల్ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం అటల్ టింకరింగ్ ల్యాబ్ -- రోబోటిక్స్, AI, 3D ప్రింటింగ్, IoT వంటి సాంకేతికతలకు వేదిక సుసంపన్నమైన గ్రంథాలయ ఆర్ట్ రూం, మ్యూజిక్ రూం, చీజజ రూం, కౌన్సెలింగ్ రూం సమగ్ర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.50 కిలోవాట్ల సోలార్ పవర్ ప్లాంట్ -- విద్యుత్ స్వయం సమృద్ధి.వర్షపు నీటి సేకరణ వ్యవస్థ -- జల సంరక్షణకు ప్రాధాన్యం మురుగునీటి శుద్ధి ప్లాంట్.భూకంపాలు తట్టుకునేలాంటి నిర్మాణం (G+3 ఫ్రేమ్డ్ స్ట్రక్చర్) -- విద్యార్థుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.గత పాలకుల 'రంగుల' వంచన -- నేటి ప్రభుత్వ 'నిర్మాణ' ఆచరణ గత పాలకుల వైఫల్యాలను ఈ సమావేశంలో సౌమ్య తీవ్రంగా ఎండగట్టారు.గత ఐదేళ్లలో కేంద్రీయ విద్యాలయం పేరుతో నందిగామ ప్రజలను కేవలం కాగితాలపై కబుర్లతో వంచించారు తప్ప, క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు.ఒక్క ఇటుక పెట్టి నిర్మాణం చేయలేదు సరే కదా, కనీసం ఒక్క సెంటు స్థలం కూడా సొంతంగా సేకరించలేదు. ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయించలేదనీ విమర్శించారు.హనుమంతుపాలెంలో +౦3 నిర్మాణాల కోసం గతంలో సేకరించిన స్థలాన్ని కేటాయించి, దాన్ని మెరక చేస్తున్నామనే నెపంతో లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దండుకోవడానికే వారు ప్రాధాన్యత ఇచ్చారని సౌమ్య దుయ్యబట్టారు.

# ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్లో సౌకర్యాల నిర్మాణం

-ఎస్ఈ రైల్వే డివిజనల్ ఇంజినీర్ గౌతమ్





**కాకినాడ,మార్చి 14 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న పలు రైల్వేస్టేషన్లో ప్రయాణికులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధమైందని అందులో భాగంగా కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్రం 50 కోట్ల రూపాయలను కేటాయించిందని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (నార్త్) చుండూరి గౌతమ్ పేర్కొన్నారు. అమృత్ భారత్ పదంలో భాగంగా మొదటి విడతగా కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో సుమారు 31 కోట్లకు పైగా నిర్మాణం చేసిన పలు కట్టడాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గౌతం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో విలేకరులతో సమావేశం నిర్వహించి వివరించారు కాకినాడ నగర ప్రజలను అవసరమైనటువంటి పార్కింగ్, గ్రీనరీ, ప్రయాణికుల నివాసం వంటివి ఏర్పాటు చేశామన్నారు. తెలుగు దిగ్గజాల ఫోటోలను బయట పెయింటింగ్ ద్వారా వేశామని అలాగే వికలాంగుల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఆధునిక సాంకేతికతతో నిర్మించినట్లు చెప్పారు. మరో 20 కోట్లతో రెండో ప్లాట్ఫారం వైపు పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. అనంతరం రైల్వే స్టేషన్లో జరుగుతున్న పనులను గౌతం వివరించారు. ఈ సమావేశంలో ఏసీఎం పి శివప్రసాద్, సీనియర్ డిఎన్హెచ్ఎం ఎం వంశీ కాంత్, పిఆర్వో నుస్రత్ మంద్రుప్కర్, టౌన్ రైల్వే స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-నిరు పేదలకు నూతన వస్త్ర పంపిణీ.



**కోడూరు, మార్చి 14 (వార్తాప్రభ) :** కోడూరు మండల కేంద్రంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కోడూరు ప్రధాన సెంటర్లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. లింగారెడ్డి పాలెం గ్రామంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. నిరుపేదలైన ఎస్సీ ఎస్టీలకు నూతన వస్త్ర పంపిణీ చేశారు. అనంతరం జనసేన పార్టీ ఆశయాలను గూర్చి,మండల పరిధిలో చేసిన అభివృద్ధిని గూర్చి కొనియాడారు. జనసేన పార్టీ నేతలు ప్రతి ఒక్కరు కూటమి పొత్తు ధర్మానికి అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోడూరు, అవనిగడ్డ మండలాల జనసేన పార్టీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్య నరసింహారావుకు టీడీపీ నేత కనపర్తి పరామర్శ



**కోడూరు,మార్చి 14 (వార్తాప్రభ) :** విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ దేవస్థానం చైర్మన్ తోట సూర్య వెంకట నరసింహారావుపై శుక్రవారం జరిగిన దాడి ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిలో గాయపడి అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చైర్మన్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు.దాడి జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కనపర్తి శ్రీనివాసరావు అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లూరి బసవేశ్వర రావు,టీడీపీ నేతలు మండలి రామమోహనరావు,పరుచూరి దుర్గాప్రసాద్,గాదె భాస్కర్ రావు,రేపల్లె ప్రతాప్,మేడికొండ విజయ్,కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపేలా ప్రయత్నాలు చేస్తా

● జెడ్ ఆర్ యు సి సి సభ్యుడు నూర్





**హైదరాబాద్,మార్చి 14 (వార్తాప్రభ) :** త్వరలో మల్కాజిగిరి, ఆర్ కె నగర్ పనులు పూర్తి చేసి అన్ని ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపేలా ప్రయత్నాలు చేస్తామని జెడ్ ఆర్ యు సి సి సభ్యుడు నూర్ అన్నారు. హైదరాబాద్ సఫిలగూడ లోని కార్యాలయంలో ప్రెసిడెంట్ కేశవ్ గురునాథ్ అధ్యక్షతన రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పెన్షనర్స్ సమస్యలు చర్చించడమే కాకుండా ఆ నెల లో పుట్టిన వారిని, 70 నుండి 80 ఏళ్ల వారిని ఘనంగా సన్మానం చేస్తారు. ఈ సారి ప్రయాణికుల సంఘం అధ్యక్షులు, జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టెటివ్ కమిటీ మెంబర్ నూర్ ను అసోసియేషన్ సెక్రటరీ కె నారాయణ ఇతర సభ్యులతో కలిసి సన్మానం చేస్తూ నూర్ సేవలను కొనియాడారు. సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి రిఫెరల్ ఆసుపత్రుల సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. 70 సంవత్సరాలు దాటిన వారికి అదనపు పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సభను ప్రతి సారి ఇలాగే విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, కృష్ణ మూర్తి , నర్సింగ రావు, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బర్ట్ ఐన్స్టీన్ కు ఘన నివాళులు.....



**కృత్తివెన్ను,మార్చి 14 (వార్తాప్రభ) :** ప్రపంచ మేధావి మేధావి 20వ శతాబ్దపు అత్యంత ప్రతిభావంతమైన శాస్త్రవేత్తగా పేరుగాంచిన ఆల్బర్ట్ ఐన్స్టీన్ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఏసు పాదం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ పూలమాలను వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఆధునిక భౌతిక శాస్త్ర పితామహుడిగా పరిగణింపబడే ఐన్స్టీన్ ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతిని పొందాలని భౌతిక శాస్త్రానికి మూలమైన జనరల్ థియరీ ఆఫ్ రిలేటివిటీని ఈయనే ప్రతిపాదించారని( జు =వీజ 2) కనిపెట్టింది ఈయనేనని అన్నారు. ఈయన 1879 మార్చ్ 14న జర్మనీలో వింటర్ లో జన్మించారని, చిన్ననాటి నుంచి విశ్వం గురించి ఆసక్తి కనబరిచే వారిని హిట్లర్ జర్మనీలో అధికారంలోకి రాగానే ఈ అమెరికా వలస వెళ్లాడని రెండో ప్రపంచ యుద్ధం చివరిలో జపాన్ పై అమెరికా అణుబాంబు ను వేయడాన్ని ఐన్స్టీన్ తీవ్రంగా వ్యతిరేకించడం, ఉపయోగించకూడదంటూ బ్రిటన్ కు చెందిన తత్వవేత్త రసెల్ తో కలిసి కలిసి రసూల్ ఐన్స్టీన్ మేనిఫెస్టో పై సంతకం చేశారు, అని సూర్య ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

● ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు ● కలెక్టరేట్ లో 9154970454తో కంట్రోల్ రూం

● ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ





**విజయవాడ, మార్చి 14 (వార్తాప్రభ) :** జిల్లాలో వంట గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని.. ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. శనివారం జేసీ ఇలక్కియ అధికారులతో కలిసి విజయవాడ ఆటోనగర్‌లోని మాధవ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని, హెచ్‌పీ గ్యాస్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ నిల్వలు అవసరం మేరకు ఉన్నాయని, సరఫరా వ్యవస్థను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు గ్యాస్ కొరతపై ఎలాంటి అపోహలకు లోనుకావద్దని, సాధారణ విధంగానే గ్యాస్ సరఫరా కొనసాగుతోందని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు కూడా వినియోగదారులకు నిర్దేశ సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంట గ్యాస్ సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఇందుకోసం 9154970454 ఫోన్ నంబర్‌తో కంట్రోల్ రూం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు ఆయిల్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలు అనవసరంగా గ్యాస్ నిల్వ చేసుకోవడం లేదా అపోహలను నమ్మడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశముందని, అందువల్ల అలాంటి చర్యలకు పాల్పడకూడదని జేసీ ఇలక్కియ విజ్ఞప్తి చేశారు. జేసీ వెంట డీఎస్‌వో పి.వాణి, ఏఎస్‌వో వి.శ్రీనివాస్, విజయవాడ తూర్పు తహసీల్దార్ ఆర్.రోహిణిదేవి తదితరులు ఉన్నారు.

# ఎన్నో అవమానాలను ఎదుర్కొని...నేడు ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యాం -అక్కల గాంధీ

● గ్రామస్థాయిలోనూ పార్టీ పటిష్టతకు కృషి చేద్దాం-ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ

● మైలవరం ఘనంగా జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మైలవరం,మార్చి 14 (వార్తాప్రభ) :** ఎన్నో అవమానాలను ఎదుర్కొని నేడు ప్రభుత్వంలో భాగస్వామ్యంఅయ్యామని, ఉప ముఖ్యమంత్రిగా తనదైన శైలిలో పవన్ కళ్యాణ్ మార్క్ పాలన చేస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) వెల్లడించారు.మైలవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జనసేనపార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అక్కల గాంధీ పార్టీ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా అక్కల గాంధీ పార్టీ సిద్ధాంతాలను కార్యకర్తలకు మరోసారి గుర్తు చేశారు. అలాగే మైలవరం ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ మాట్లాడుతూ గ్రామస్థాయిలోను పార్టీని బలోపేతం చేయాలంటే ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు.సమిష్టి కృషితో పార్టీ పటిష్టతను పెంచాలని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్,జిల్లా సెక్రెటరీ చింతల లక్ష్మి,వెల్వడం పిఏసిఎస్ చైర్మన్ పురమా సతీష్,కొండపల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ ఎర్రంశెట్టి నాని, మండల ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్, ఉపాధ్యక్షులు టౌన్ జీ.వి రవితేజ,మండల నాయకులు ఆకుతోట ఈశ్వర్,కూసుమంచి కిరణ్ కుమార్,చంద్రాల మురళీకృష్ణ,పొన్నూరు విజయ్,పసుపులేటి నాగరాజు,పిఏసిఎస్ డైరెక్టర్లు, గ్రామపార్టీ అధ్యక్షులు,జనసైనికులు మరియు వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణా మిల్క్ యూనియన్ కామధేను ప్లాంట్‌కు ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టం సర్టిఫికెట్ అందుకున్న చైర్మన్ చలసాని ఆంజనేయులు



**హనుమాన్ జంక్షన్,మార్చి 14 (వార్తాప్రభ) :** ISO 50001 : 2018 ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టం సర్టిఫికెట్ ను టి ఎన్ వి సర్టిఫికేషన్ సర్వీస్ ప్రతినిధులు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు కి వీరవల్లి ప్లాంట్ ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఈ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికేషన్ చాలా తక్కువ సంస్థల వద్ద మాత్రమే ఉందని, అలాంటి ప్రతిష్ఠాత్మక సర్టిఫికేషన్ మా కామధేను ప్లాంట్‌కు దక్కడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ, రోజువారీగా నిర్వహించే అన్ని జనరల్ ప్రాసెస్ ఆపరేషన్లను కూడా ఎనర్జీ కన్జర్వేషన్ దిశగా ముందుకు తీసుకువెళ్తూ ప్రతి సెక్షన్‌లోని ప్రతి దశను కూలంకుషంగా విశ్లేషించామని తెలిపారు. తక్కువ కరెంట్, స్టీమ్ మరియు ఇతర వనరులను ఎలా సమర్థవంతంగా వినియోగించవచ్చో అధ్యయనం చేసి ఎనర్జీ ఇండికేటర్లను నిర్ణయించామని చెప్పారు. ప్లాంట్ మొత్తం ప్రతిరోజు ఒకే రేంజ్‌లో సమర్థవంతంగా నడపడం వలన ఇంధనం (కోల్, వుడ్, డీజిల్), పవర్ మరియు వాటర్ వంటి వనరులు గణనీయంగా ఆదా అవుతున్నాయని వివరించారు.దీనివల్ల సంస్థకు ఫైనాన్షియల్ సేవింగ్స్ మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత పరంగా కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా సామాజిక బాధ్యతగా ఎనర్జీ సేవింగ్ సిస్టం ను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అందించిన "బెస్ట్ స్వచ్ఛ ఇండస్ట్రీ" అవార్డులో మెగా/భారీ పరిశ్రమల కేటగిరీలో మొదటి ర్యాంకు కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్ట్ కామధేను ప్లాంట్, వీరవల్లి ఫ్యాక్టరీకి వరించిందని, ఆ అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ వి సర్టిఫికేషన్ సర్వీస్ ప్రతినిధులు, ప్లాంట్ హెడ్ శ్రీమతి ఎం. సరిత, సమితి అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిగా మారిన ఎంపీడీఓ ఇమ్రాన్....



**గుడ్లవల్లేరు,మార్చి 14 (వార్తాప్రభ) :** మనమంతా నిత్య విద్యార్థులం అనేందుకు ఈ ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ నిదర్శనం. శనివారం మండలంలోని కౌతవరం ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నిర్వహించిన గూగుల్ సమావేశంలో ఎంపీడీఓ ఇమ్రాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలకు క్రమశిక్షణతో సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని సూచనలు చేశారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - గంగినేనిపాలెం జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

### టెండరు ప్రకటన

తేది. 15.03.2026

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, గంగినేనిపాలెం గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 26-03-2026 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు - 01 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 01 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |
| 3) | వీధి దీపముల రిపేరు (ఎలక్ట్రీషియన్) - 01 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- పిల్లి రామారావు, సర్పంచ్, గ్రామ పంచాయతీ, గంగినేనిపాలెం, జి.కొండూరు మండలం.
సం/- లేళ్ల హరికృష్ణ, కార్యదర్శి, గ్రామ పంచాయతీ, గంగినేనిపాలెం, జి.కొండూరు మండలం.

## గ్రామ పంచాయితీ కార్యాలయం,కంకటావ

### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2026 తేది. 14.03.2026.

కృష్ణాజిల్లా,గూడూరు మండలం, కంకటావ గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.23.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | స్వీపర్గా పనిచేయుటకు ఇద్దరు వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- మద్దాల వీర వెంకట మోహన్‌రావు, సర్పంచ్, కంకటావ గ్రామ పంచాయితీ
సం/- పెనుమాల సుజాత, కార్యదర్శి, కంకటావ గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయితీ కార్యాలయం - ఆత్కూరు

### టెండరు ప్రకటన

తేది : 15-03-2026.

యన్.టి.ఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, ఆత్కూరు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు (అనగా ది.01.04.2026 నుండి 31.03.2027 వరకు) సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 21-03-2026 గురువారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00ల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం హాజరు కాబడిన టెండరు దార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | రక్షిత మంచినీటి సరఫరా (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.500/- |
| 2) | వీధి లైట్ల రిపేరు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.500/- |

నోట్ :-
1. గతములో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి పేమెంట్ చేయబడున.

సం/-శ్రీమతి పి.జయనాగవీణ, సర్పంచ్, గ్రామ పంచాయితీ, ఆత్కూరు
సం/- జి.శ్యామ్ సుందర్, కార్యదర్శి, గ్రామ పంచాయితీ, ఆత్కూరు

## గ్రామ పంచాయితీ కార్యాలయం, నందమూరు

### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.3/2026 తేది. 13.03.2026

కృష్ణాజిల్లా, పెడన మండలం, నందమూరు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.26.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | స్వీపర్గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీ పరసా నరసింహారావు, సర్పంచ్, నందమూరు గ్రామ పంచాయితీ
సం/- శ్రీమతి డివిఎన్ జానకి లక్ష్మీ, కార్యదర్శి, నందమూరు గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయితీ కార్యాలయం-సున్నంపాడు

### టెండరు ప్రకటన

తేది. 15-03.2026

యన్.టి.ఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, సున్నంపాడు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు (అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది.26-03-2026 సోమవారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 ల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరు దార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరవబడును. ఇతర వివరాల కొరకు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకోవచ్చును.

| వ.నెం | పని వివరములు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్ కమ్ స్వీపర్ (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.500/- |
| 2) | వీధి లైట్ల రిపేరు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.500/- |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును.
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి పేమెంట్ చేయబడును.

సం/- శ్రీ దేశం సుధాకర్ రెడ్డి, సర్పంచ్, గ్రామ పంచాయితీ-సున్నంపాడు
సం/- లేళ్ల హరికృష్ణ, కార్యదర్శి, గ్రామ పంచాయితీ-సున్నంపాడు

## గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి,మార్చి 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, వినియోగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని, దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. గ్యాస్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు విధించినట్టు తెలిపారు. డబుల్ సిలిండర్ ఉన్న వారికి 32 రోజుల చొప్పున రీఫిల్ బుకింగ్‌పై పరిమితి విధించినట్లు మంత్రి వివరించారు.

## శ్రీ వేంకటేశ్వరునికి మొక్కుబడుల చెల్లింపు...

**గుడ్లవల్లేరు,మార్చి 14 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు అధికసంఖ్యలో విచ్చేసిన భక్తులతో శనివారం స్వామివారి సన్నిధిలో తాకిడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వేలాది మందికి అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ధర్మకర్తలు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,మార్చి 14 (వార్తాప్రభ) :** జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు సంస్కృతీ వికాసానికి దోహదం చేసేదే రంజాన్ మాసమని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు శనివారం పెడన ముస్లిం మత పెద్దలు నిర్వహించిన ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. పండుగ మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రమదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని అన్నారు రంజన్ నెలలో జకాత్ అచరించాలని ఖురాన్ బోధిస్తుందని పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొనడానికి సంతోషంలో పాలుపంచుకునేందుకు ఈ జకాత్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం పెద్దలు రెహమాన్ బేగ్( పూలబాబు) హన్ను ఖదీర్ గఫార్ యక్కల శ్యామలయ్య తదితరులు పాల్గొన్నారు

# టెన్త్ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

- రేపటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు
- మైలవరం మండలంలో 1121 మంది పరీక్ష కు హాజరుకానున్న రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు
- జి.కొండూరు మండలంలో 590 మంది టెన్త్ పరీక్షలకు హాజరుకానున్న రెగ్యులర్ ప్రైవేట్ విద్యార్థులు





**మైలవరం/జి.కొండూరు,మార్చి 14 (వార్తాప్రభ) :** మార్చి 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మైలవరం, జి.కొండూరు మండలాల విద్యాశాఖ అధికారి-1 బండి రాజు, ఎం ఈ వో -2 ఎల్. బాలు నాయక్ శనివారం వెల్లడించారు.మైలవరం మండల వ్యాప్తంగా మొత్తం ఐదు పరీక్షా కేంద్రాల్లో 1121 మంది విద్యార్థు లు పరీక్షకు హాజరుకానున్నట్లు ఎంఈఓ తెలిపారు.అలాగే ఓపెన్ టెన్త్ విద్యార్థు లకు గవర్నమెంట్ హైస్కూల్లో సెంటర్ ఏర్పాటు చేశామని అన్ని సబ్జెక్టులకు సంబంధించి మొత్తం 95 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నా రని, వీరికి గవర్నమెంట్ హైస్కూల్లో మూడు గదులు కేటాయించడం జరిగిందని వారు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.టెన్త్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం మండలంలో మొత్తం 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మైలవరం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎస్ వి ఆర్ జి బాలుర హై స్కూల్,ఎం బి ఎం బాలికల హైస్కూల్, మైలవరం ఎస్ ఎస్ కె హైస్కూల్, చిలుకూరి వారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష లు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.5 పరీక్షా కేంద్రాలలో 56 మంది ఇన్విజిలేటర్లు విధులకు హాజరు కానున్నట్లు తెలిపారు.మైలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 150 మంది, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 220 మంది,ఎస్ ఎస్ కె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 289 మంది, చిలుకూరి వారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 222 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాను న్నారని ఎంఈఓ లు తెలిపారు.

**జి.కొండూరు మండలంలో.......** రేపటి నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జి.కొండూరు మండల వ్యాప్తంగా 590 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఎంఈఓ- 2 యమ్. వీరాస్వామి శనివారం తెలిపారు. వీరికోసం మండలంలో 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. జి.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వెలగలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,స్థానిక వివేకానంద హైస్కూల్ లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో జిల్లా పరిషత్ హై స్కూల్ జి.కొండూరు నందు 259 మంది, వివేకానంద స్కూల్ 222, జడ్పీ వెలగలేరు 145 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు వీరిలో 577 మంది రెగ్యులర్, 49 మంది వన్స్ ఫెయిల్డ్ విద్యార్థులు ఉన్నారు. అన్ని సెంటర్ల నందు 32 మంది ఇన్విజిలేటర్స్ ను నియమించడం జరిగిందని వీరాస్వామి వెల్లడిం చారు.వారికి సి ఎస్ అండ్ డివో లు, ఇన్విజిలేటర్స్ కు ట్రైనింగ్ ఇచ్చారని, ప్రతి పరీక్షా హాలులో వెలుతురు కోసం ట్యూబ్ లైట్లు, నాలుగు పాన్లు, త్రాగునీరు, టాయిలెట్లు ఉండేలా ఏర్పాట్లు చేశామని , అన్ని సెంటర్ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన (సి డబ్ల్యూ ఎస్ ఎన్) విద్యార్థులకు స్క్రిబ్ ద్వారా పరీక్ష రాయుటకు ఏర్పాట్లు చేశామన్నారు. వారికోసం ప్రత్యేకమైన రూము కూడా కేటాయించడం జరిగిందని ఎంఈఓస్1,2 బండి రాజు, ఎం.వీరా స్వామి తెలియజేశారు.ఈ పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు సకలసౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు.టెన్త్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఇప్పటికే తగిన చర్య లు తీసుకున్నామని వీరాస్వామి స్పష్టంచేశారు.ఉదయం 9:00 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు.

## కవిపురం సొసైటీలో రెండు లక్షల బీమా చెక్కు



**పెడన,మార్చి 14 (వార్తాప్రభ) :** అందజేత కవిపురం సహకార సంఘం లో ప్రమాద భీమా 200000/- అందచేత పెడన మండల పరిధిలోని వడ్లమన్నాడు గ్రామాలకి చెందిన గంధం రమాదేవి గత సంవత్సరం నవంబర్ 10 న రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. రమాదేవి కవిపురం పి.ఏ.సి.యస్ లో అప్పుదారులుగా ఉన్నారు. సంఘం వారు వారి పేరు మీద జనతా ఇన్సూరెన్స్ కింద 28 రూపాయలు ఇన్సూరెన్స్ కట్టగా వారికి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి రెండు లక్షల రూపాయలు రావడం జరిగినది. దీనితో వారి కుటుంబానికి శుక్రవారం నాడు 2 లక్షల రూపాయలు చెక్కును సంఘ ఛైర్ పర్సన్ పుట్టి శ్రీనివాసరావు పర్సన్స్ కటకం సుబ్రహ్మణ్యేశ్వర రావు కాగిత కృష్ణంజనేయులు కవిపు రం పంచాయతీ సర్పంచ్ పుప్పాల స్వరూప- శ్రీ రామ్ సొసైటీ కార్యదర్శి జన్యావుల కృష్ణ శంకర్ చేతుల మీదగా అందచేయడం జరిగినది.

## కందులపాడు అడ్డరోడ్డు వద్ద వాహనాలు తనిఖీ

- అతి వేగం పై ఆర్ టి సి, హెవీ వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్ఐ సతీష్





**జి.కొండూరు,మార్చి 14 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కందులపాడు అడ్డరోడ్డు వద్ద స్థానిక ఎస్సై సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించా రు.అతి వేగంపై ఆర్ టి సి, హెవీ వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించారు.రూరల్ ఏరియాలో రోడ్ సేఫ్టీ హెల్మెట్ వాడకంపై ద్విచక్ర వాహనదారులలో అవగాహన కల్పించారు. హెల్మెట్లు లేని ద్విచక్ర వాహనదారులకు నూతన హెల్మెట్లను అందజేశారు.రహదారి భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని వారికి సూచించారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు

- రాయపూడి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే.
- కేక్ కట్ చేసి పంచిపెట్టిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్.




**అవనిగడ్డ,మార్చి 14 (వార్తాప్రభ) :** పేదల కష్టాన్ని చూసి చలించే నేత పవన్ కళ్యాణ్ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం అవనిగడ్డ కోర్టు సెంటర్లో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావం నుంచి ప్రతిఏటా రాయపూడి వేణుగోపాల్ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి పానకం పంచిపెట్టారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు.ఇదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు పలుచోట్ల పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జనసైనికులు ,వీరు మహిళలు ఘనంగా జరుపుకున్నారు.

## పోలవరంలో కలంకారి కళాకారులకు డిజిటల్ మార్కెటింగ్‌పై శిక్షణ



**పెడన,మార్చి 14 (వార్తాప్రభ) :** గుడూరు మండలంలోని పోలవరం గ్రామంలో వాసవ్య మహిళా మండలి హెచ్ సి ఎల్ ఫౌండేషన్ వారు కలంకారి కళాకారులకు డిజిటల్ మార్కెటింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా కళాకారులు తమ కలంకారి ఉత్పత్తులను ఆధునిక సాంకేతికత సహాయంతో విస్తృతంగా మార్కెట్ చేయడం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులకు సోషల్ మీడియా వేదికలైన ఫేస్బుక్ ఇన్‌స్టాగ్రామ్ వాట్సాప్ మరియు యూట్యూబ్ ద్వారా తమ కలంకారి ఉత్పత్తులను ప్రచారం చేసే విధానం వివరించారు. మంచి నాణ్యతతో ఫోటోలు తీయడం చిన్న వీడియోలు రూపొందించడం సరైన హ్యాష్‌ట్యాగ్స్ ఉపయోగించడం, అలాగే కస్టమర్లతో ఆన్‌లైన్‌లో ఎలా మాట్లాడాలో ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు. అలాగే ఆధునిక సాంకేతికతలో భాగంగా చాట్ జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు ఆధారిత టూల్స్ ఉపయోగం గురించి కూడా వివరించారు. కళాకారులు తమ ఉత్పత్తులకు ఆకర్షణీయమైన క్యాప్షన్లు వివరణలు సోషల్ మీడియా పోస్టులు తయారు చేసుకోవడానికి చాట్ జీ పి టీ సహాయపడుతుందని తెలిపారు. దీనివల్ల మార్కెటింగ్ మరింత సులభంగ వేగంగా చేయవచ్చని అవగాహన కల్పించారు. డిజిటల్ మార్కెటింగ్ ద్వారా స్థానికంగా తయారయ్యే కలంకారి వస్త్రాలను రాష్ట్రం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా కూడా పరిచయం చేయవచ్చని కార్యక్రమంలో వివరించారు. చేతితో తయారు చేసే ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెటింగ్‌లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి తమ ఉత్పత్తులను చేరవేసి ఆదాయం పెంచుకునే అవకాశాలు ఉన్నాయని కళాకారులకు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హెచ్ సి ఎల్ వాలంటీర్లు నాగార్జున బాల నరసింహారావు వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు చేనేత కార్మికులు మరియు కలంకారి ఉత్పత్తి దారుడు కె. శ్రీనివాసరావుతో పాటు సుమారు 60 మంది కలంకారి కళాకారులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ఈ విధమైన శిక్షణలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కళాకారులు తెలిపారు.

## గరిసిపూడిలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**కృత్తివెన్ను,మార్చి 14 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం గరిశపూడి గ్రామంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమల శెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. చంద్రమౌళి జనసేన పార్టీ జెండాను ఎగురవేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్యకార వికాస విభాగ కార్యదర్శి ఒడుగు ప్రభాస్ రాజు, శివాలయం ధర్మకర్త బాడిత నాగబాబు కొమాళ్ళపూడి సర్పంచ్ ప్రత్తిపాటి రామాంజనేయులు గరిశపూడి సర్పంచ్ నాగిడి నాగార్జున మండల ప్రధాన కార్యదర్శి వివియన్ నరేష్ కొప్పినేటి, కార్యదర్శి తెలగంశెట్టి ఏడుకొండలు జనసేన నాయకులు పట్టపు శ్రీను ముత్యాల రాధాకృష్ణ శివ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు...

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## వైభవంగా మైనవాని లంక ఎం పి పి పాఠశాల వార్షికోత్సవం....



**కృత్తివెన్ను మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల మైనవానిలంక నందు శుక్రవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విద్యశాఖ అధికారి ఎస్ కే డి వి ప్రసాద్ హాజరు అయ్యారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ . మునియ్యా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం జరిగిన సంస్కృతిక కార్యక్రమంలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ మరియు ఉపాధ్యాయులు మస్సూర్, సంపూర్ణ. పార్వతి సి ఆర్ పి దినేష్ విద్యార్థులు పాల్గొన్నారు...

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జి.కొండూరు: మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జి కొండూరులో ఆ పార్టీ మండల అధ్యక్షులు వై. ఎల్. నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు జనసేన పార్టీ మైలవరం నియోజక వర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు, మైలవరం ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ జనసేనపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్,జనసేన పార్టీ మైలవరం మండలం అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య తదితరులు హాజర య్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం వృద్దులకు లుంగీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చింతల లక్ష్మి కుమారి, జనసేన నాయకులు బత్తెన శ్రీనివాస్, బొల్లా రాజు, కిషోర్, సురేష్, శ్రీనివాస్, భాస్కర్, వెంకీ, గణేష్, కృష్ణారావు, రమేష్, రాజారావు, తేజ, అజయ్, నజీర్, రామారావు, మండల నాయకులు, వీర మహిళలు పాల్గొన్నా రు.

## ఘనంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.....



**పెనుగంచిప్రోలు, మార్చి 14( వార్త ప్రభ )** డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సూచనలు మేరకు పెనుగంచిప్రోలు మండల పరిధిలో జనసేన పార్టీ తరపునుంచి జనసేన13 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెనుగంచిప్రోలు గ్రామంలోని చెరువు కట్ట బజారు వద్ద ఉన్న జనసేన జెండా దిమ్మె వద్ద జనసేన జెండాను ఎగరవేసి కేకులు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టి జనసేన నినాదాలతో ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు తునికి పాటి శివా, మాదల వీరయ్య చౌదరి, కాకాని పద్మ, గ్రామ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## దివ్యాంగుడి వద్దకు స్వయంగా వెళ్లి అర్జీ స్వీకరించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు,మార్చి 14( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ఒక దివ్యాంగుడి వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి అతని సమస్యను ఆప్యాయంగా అడిగి తెలుసుకుని అర్జీని స్వీకరించారు. అర్జీదారుడు తనకు జీవనోపాధి మరియు దైనందిన అవసరాలకు ఉపయోగపడే విధంగా బ్యాటరీ సైకిల్ అందించాలని కోరగా, ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే బ్యాటరీ సైకిల్ తెప్పించి అందజేస్తానని హామీ ఇచ్చారు.
దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అవసరమైన వారికి సహాయం అందేలా తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు.

## భారతదేశంలో తొలి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏ.క్యూ.ఐ.) ఇంటర్‌సిటీ బస్సు సేవలు ప్రారంభం



**విజయవాడ, మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతదేశంలో అగ్రగామి ఇంటర్‌సిటీ మొబిలిటీ బ్రాండ్ అయిన ఇంట్రసిటీ స్మార్ట్‌బస్ సంస్థ, ప్రయాణికుల ఆరోగ్యం మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశంలోనే తొలి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏ.క్యూ.ఐ.) ఇంటర్‌సిటీ బస్సు సేవలను విజయవాడలో ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని విజయవాడ ట్రాఫిక్ విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ షేరీన్ బేగం అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డి.సి.పి. షేరీన్ బేగం మాట్లాడుతూ, విజయవాడ--బెంగళూరు మరియు బెంగళూరు--విజయవాడ కారిడార్లలో భారతదేశంలోనే మొట్టమొదటి స్మార్ట్ బస్సు ఏ.క్యూ.ఐ. సేవలను ప్రారంభించడం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రయాణికుల ఆరోగ్యం దృష్ట్యా బస్సు లోపలి గాలి నాణ్యతను మెరుగుపరచడం ఈ సేవల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇంట్రసిటీ సంస్థ నిర్వహించిన అంతర్గత అధ్యయనాల ప్రకారం, ఇంటర్‌సిటీ బస్సుల కేబిన్‌లో గాలి కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సూచించిన ప్రమాణాల కంటే రెండు నుంచి మూడు రెట్లు అధికంగా ఉండే అవకాశం ఉందని వెల్లడైంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు స్మార్ట్ బస్సు ఏ.క్యూ.ఐ. సాంకేతికతను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఈ సేవల పైలట్ పరీక్షల సమయంలో ప్రయాణంలో పీఎం 2.5 స్థాయిలను సుమారు 40 యు.జి/ఏంట వద్ద, అంటే ప్రయాణ సమయమంతా 90 శాతం కంటే ఎక్కువ కాలం నియంత్రణలో ఉంచగలిగినట్లు సంస్థ వెల్లడించింది. ఇది దేశంలోని అనేక ప్రధాన నగరాల్లోని బాహ్య గాలి నాణ్యత కంటే గణనీయంగా శుభ్రమైనదని పేర్కొన్నారు.విజయవాడ--బెంగళూరు మార్గాల్లో ప్రయాణించే ప్రయాణికులు ఇంట్రసిటీ యాప్ లేదా వెబ్‌సైట్‌లో "స్మార్ట్ బస్సు ఎ. క్యూ. ఐ." ట్యాగ్ ద్వారా ఈ ప్రత్యేక బస్సులను బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రయాణ సమయంలో బస్సులోపల నిజ-సమయ ఏ.క్యూ.ఐ. మరియు పీఎం 2.5 రీడింగ్‌లు బస్సులోని డిస్‌ప్లే స్క్రీన్‌లలో అలాగే మొబైల్ యాప్‌లో కూడా చూపబడతాయని తెలిపారు.ఇంట్రసిటీ స్మార్ట్‌బస్ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ మనీష్ రాఠీ మాట్లాడుతూ... విజయవాడ ఒక కీలక ఇంటర్‌సిటీ ప్రయాణ కేంద్రంగా ఉన్నందున ఇక్కడ నుంచి బెంగళూరు వంటి దీర్ఘదూర మార్గాలకు భారీ డిమాండ్ ఉందన్నారు. స్మార్ట్ బస్సు ఎ.క్యూ.ఐ. సేవల ద్వారా ప్రయాణికులు సుదూర ప్రయాణాల్లో కూడా శుభ్రమైన, సురక్షితమైన గాలిని పీల్చుకునే అవకాశం కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమం భాగంగా ఇంట్రసిటీ సంస్థ ప్రత్యేకంగా స్మార్ట్ బస్సు ఏ.క్యూ.ఐ.మైక్రో సైట్ను కూడా ప్రారంభించింది. ఇందులో ప్రయాణికులు ఈ సాంకేతికత ఎలా పనిచేస్తుందో, గాలి శుద్ధి విధానం ఏమిటో మరియు ఈ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం గురించి మరింత సమాచారం తెలుసుకోవచ్చు.ఇంట్రసిటీ గురించిఇంట్రసిటీ స్మార్ట్‌బస్ భారతదేశంలో దీర్ఘదూర ప్రయాణాలకు సురక్షితమైన, విశ్వసనీయమైన మరియు ప్రమాణిత సేవలను అందించే అసెట్-లైట్ బస్సు నెట్‌వర్క్‌గా నిలుస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థ దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 630కు పైగా మార్గాల్లో సేవలు అందిస్తోంది. దీనికి అనుబంధంగా ఉన్న రైల్‌యాత్రి డిజిటల్ వేదిక ద్వారా దేశంలో రైలు ప్రయాణానికి సంబంధించిన టికెట్ బుకింగ్, ట్రిప్ డేటా మరియు ఇతర సమాచార సేవలను నెలకు 12 మిలియన్లకు పైగా వినియోగదారులకు అందిస్తోంది.

## సాటి మనుషులకు సహాయపడటమే రంజాన్ లక్ష్యం


**ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, మార్చి 14(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం సాయంత్రం పాల్గొన్నారు. మత సామర స్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఆయన అన్నారు. శుభప్రదమైన రంజాన్ పవిత్ర మాసంలో ఇస్లాం విధిగా వేకువజామున ముందే ఉపవాస దీక్ష చేపడతారు. ప్రవక్త మొహమ్మద్ ఆచరణను పాటించి నియమ నిబద్ధతగా అల్లాహ్ ను ఆరాధించి దీక్షను విరమించే సమయమే ఇఫ్తార్ సమయం. రోజా సమయానికి అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం నాటి ఉపవాస దీక్షను విరమింప చేశారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. వారితో కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, జంపాల సీతారామయ్య, కరిమికొండ బాలాజీ, చనుమోలు నారాయణ, హైదర్, ఎండి అప్సర్, మహ్మద్ గౌస్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మహ్మద్ మహబూబ్, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో మిన్నంటిన సాయి నామస్మరణ.

● ఆలయ వార్షికోత్సవంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కొలన్ హన్మంత్ రెడ్డి ● శ్రీ సాయి బాబా ఆలయ 9వ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహణ.● స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్య అతిథులు. ● రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన.





**బాచుపల్లి, మార్చి 14, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్‌లో వెలసిన శ్రీ సాయి బాబా ఆలయ 9వ వార్షికోత్సవ మహోత్సవం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అతిథులు సాయి నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో తులతూగాలని సాయి బాబాను వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ వారు చేసిన ఏర్పాట్లను, భక్తుల క్రమశిక్షణను వారు అభినందించారు.


**భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం** వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని రంగు రంగుల పుష్పాలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు. మధ్యాహ్నం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సాయి రాజ్, ఏరోళ్ల విష్ణు, ఆలేటి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, బాల బ్రహ్మ చారీ, బుయ్యని శివ, శ్రీనివాస్, సుజాత యాదవ్, జ్యోతి తో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## జనసేన, వర్సెస్ వైఎస్ఆర్సిపి.

**ఉద్రిక్త వాతావరణం లో జనసేన జెండా ఆవిష్కరణ.!**

**వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు పేర్ని నాని తీవ్ర ఆవేదన.**

**పంతం నెగ్గించుకున్న జనసేన పార్టీ.**



**మచిలీపట్నం మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో శనివారం తీవ్ర ఉద్రిక్తతల నడుమ జనసేన పార్టీ జెండా రామానాయుడుపేట సెంటర్ వద్ద ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆవిష్కరించడం జరిగింది. ఇటు రామానాయుడుపేట సెంటర్ సమీపంలోనే మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) నివాసం ఉంది. వారి ఇంటికి సమీపంలోనే జనసేన పార్టీ జెండా ఆవిష్కరణకు గత రెండు రోజుల నుండి జనసేన పార్టీ సమాయత్తం అవుతూ ఎట్టకేలకు వారి పంతం నెగ్గించుకుంది. జనసేన పార్టీ రామానాయుడుపేట సెంటర్ సమీపంలో జెండా ఏర్పాట్లు చేయకుండా వైఎస్ఆర్సిపి నాయకులు గత రెండు రోజుల నుండి శతవిధాలా ప్రయత్నించారు. ఎన్నో ఆందోళనలు చేపట్టారు. ఇటు జనసేన నాయకులు, అటు వైయస్సార్సీపి నాయకుల నడుమ పోలీసులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. చట్ట ప్రకారం, న్యాయబద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాయడం సరైన చర్య కాదని పేర్ని నాని నిరసన వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు ముడా మాజీ చైర్మన్ బొర్రా విటల్ అరెస్టుతో నగరంలో అలజడి చెలరేగింది. పేర్ని నాని , బందరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పేర్ని కిట్టు, పెడన నియోజకవర్గ ఇంచార్జి ఉప్పాల రాము తదితర నాయకులు శుక్రవారం పోలీసుల చర్యకు తీవ్ర ఆందోళనలు చేపట్టడంతో ఎట్టకేలకు అరెస్టు చేసిన బొర్రా విఠల్ ను అదే రోజు రాత్రి విడుదల చేయడం జరిగింది. ఏది ఏమైనా జనసేన పార్టీ నాయకులు జెండా ఎగరేసి తీరుతాం! అన్న జనసైనికుల పంతం నెగ్గింది. నగరంలో జనసేన ఆవిర్భావ దినోత్సవంలో ఎంపీ బాలశౌర్య ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బందరు ఎంపీ వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ తాము న్యాయబద్ధంగా రామానాయుడుపేట సెంటర్ వద్ద జనసేన పార్టీ జెండా ఎగరవేయడానికి ఏర్పాట్లు చేసుకుంటే, వైయస్ఆర్సీపీ నాయకులు అడ్డుపడడం తగదని హితవు పలికారు. తాము కూడా జనసైనికుల అండతో, మద్దతుతో ఎంత దూరమైనా వెళ్తామని బాలశౌరి హెచ్చరించారు. మొత్తానికి జనసైనికుల పంతం నెగ్గింది. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం నగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయుడుపేట సెంటర్లో జనసేన పార్టీ దిమ్మ ఏర్పాటు చేయడం, జనసేన జెండా ఎగరవేయడం, తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. నగరంలో రామానాయుడుపేట సెంటర్లో పోలీస్ పహార నడుమ జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ పూర్తయింది. ఉదయం నుండి తీవ్ర ఉద్రిక్తతల నడుమ ఈ కార్యక్రమం కొనసాగడం కొసమెరుపు.

## ఎంఓయూ కుదుర్చుకున్న వికాస్ విద్యాసంస్థలు



**విస్సన్నపేట మార్చి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక వికాస్ విద్యాసంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి నాట్ కో ఫార్మా లిమిటెడ్ హైదరాబాద్ ఎంఓయూ కుదించుకున్నట్లు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ ఒప్పందం ప్రకారం వికాస్ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇండస్ట్రీ తో అనుసంధానం చేస్తూ చదువు పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించి యువతకు ఉపాధి కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎస్ఆర్ జగన్మోహన్ రావు, జి ఎం డాక్టర్ కె ఎస్ కృష్ణమూర్తి ఫార్మసీ ప్రిన్సిపాల్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ సిహెచ్ సుధీర్ రెడ్డి, ఎన్ శ్రీనివాసరావు మల్లేశ్వరరావు వెంకట్ రాంబాబు మీరావలి తదితరులు పాల్గొన్నారు.1

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**హనుమాన్ జంక్షన్, మార్చి 14(వార్తాప్రభ)**జనసేన పార్టీ13వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా హనుమాన్ జంక్షన్ లో గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం ఉదయం జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చలమలశెట్టి రమేష్ బాబు ముందుగా జనసేన సింబల్ తో ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను కట్ చేసి కార్యకర్తలూదరికి శుభాకాంక్షలు తెలిపారు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధీర్ఘకాలం పోరాటం,ఎన్నో ఆటుపోట్లు,మరెన్నో సవాళు ,అన్నీ దాటుకుని చరిత్రాత్మక విజయం సాధించి జనసేన పార్టీ నిలిచిందని అన్నారు'జనసేన ఆశయాలు లక్ష్యాలు బడుగు బలహీన వర్గాల కోసం అన్నది సుస్పష్టం.పేదల కష్టాన్ని చూసి చలించే నేత జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్.రాష్ట్ర అభివృద్ధిలో తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన నేత పోషిస్తున్న పాత్ర అభినందనీయం అని ప్రతి ఒక్కరి నోట పలికేలా ఆయన ముందుకు వెళుతున్నారని . అన్నారు.జనసేన పార్టీ 2014లో మార్చి14న పార్టీని స్థాపించడం జరిగింది,ఎన్ని అవమానాలు, ఇబ్బందులు,సమస్యలు ఎదురైనా మొక్కవోని దీక్షతో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగుతూ నేడు జనసేన పార్టీ అంటే ప్రజల్లో ఒక నమ్మకం,విశ్వాసం పెరిగిందని అన్నారు.,దానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో కష్టపడ్డారు.దేశం హితం కోసం,సనాతన హైందవ ధర్మ రక్షణ కోసం పార్టీ ఎజెండాగా తీసుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని సూచించారు.ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు,నేతలకు పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు,టౌన్ పార్టీ అధ్యక్షుడు షేక్ అహమ్మద్, వీరమహిళలు పరుచూరి సుజిని,మద్దా జయరాణి, బండారు లక్ష్మీ ప్రసన్న, వై. లలిత,పిఏసిఎస్ అధ్యక్షులు వడ్డి అశోక్, యజ్జవరపు శ్రీనివాసరావు,బెజవాడ వాసు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలసాని శివలీల, తోట శ్రీరాం,వడ్డి అశోక్ , అల్లాడిశెట్టి నాగేశ్వరరావు,తాడి శ్రీనివాసరావు,చలమలశెట్టి శివకుమార్ , నల్లి రామరాజు,ఏనికేపల్లి రాఘవేంద్రరావు,, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## హిస్టరీ షీటర్ సర్టిఫికెట్ నాకు అవసరం లేదు

**కోగంటి సత్యం వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**




**ఇబ్రహీంపట్నం, మార్చి 24(వార్తా ప్రభ ప్రతినిధి):**వ్యక్తులు వ్యవస్థలను శాసించాలనుకోవటం అవివేకం అవుతుందని హిస్టరీ షీటర్ అయినా వ్యక్తి సర్టిఫికేట్ తనకు అవసరం లేదని చెప్పారు మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలిపారు.రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వాడిగా రాజకీయంపై అవగాహన ఉందని,మొదటిసారి 12,000 రెండవసారి 45000 ప్రజల ఆశీర్వాదాలు ముఖ్యమన్నారు.మూడోసారి కూడా మైలవరంలో పోటీ చేస్తా ప్రజాక్షేత్రంలో ప్రజల నిర్ణయామే శిరోధర్యం అని తెలిపారు. ప్రజల ఓటుతో గెలుపోటములు నిర్ణయం వ్యక్తుల ఓటుతో కాదు.ప్రతి ఇంటికి మైలవరం ప్రజల ఓటు అర్దిస్తా... కోగంటి సత్యం ఓటు నాకు అవసరం లేదు.దేవినేని అవినాష్ వ్యాఖ్యలు అర్ధరహితం అని తెలిపారు.రేషన్ మాఫియా చేయాల్సిన దౌర్భాగ్యం ఎంపీ కేసినేని చిన్ని కి లేదు.రేషన్ మాఫియా తో సంబంధాలు ఉన్నాయని నిరూపిస్తే కొండపల్లి నడి బొడ్డులో ఆత్మహత్య కు సిద్ధం అని తెలిపారు.